# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 30, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## స్పష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలి



16లో...




2లో...

## ఐఐటీ - జేఈఈ (మైన్స్)లో అల్ఫోర్స్

# విజయకేతనం

### జాతీయస్థాయిలో అల్ఫోర్స్‌కు అత్యుత్తమ ర్యాంకులు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శనివారం ప్రకటించబడిన ఐఐటీ-జెఈఈ(మైన్) 2023 ఫలితాలు విడుదలైన సందర్భంగా అల్ఫోర్స్ చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయ స్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పి.రాకేష్ 12వ ర్యాంకుతో గతంలో సాధించిన 18వ ర్యాంకును అధిగమించి అత్యున్నత స్థానంలో నిలిచాడు. బి.మారుతి 228వ ర్యాంకు, ఏ.ఇషాంత్‌రెడ్డి 250వ ర్యాంకు, ఎం.అభిరామ్ 448వ ర్యాంకు, ఆర్.సుహాసిత రెడ్డి 480వ ర్యాంకు, జి.సాత్విక్ 511వ ర్యాంకు, పి.హర్షవర్ధన్ 520వ ర్యాంకు, కె.రాహుల్ 554వ ర్యాంకు, ఎం.అరుణ్ 624వ ర్యాంకు, ఏ.శివసాయిచరణ్ 634వ ర్యాంకు, వై.శివమణి 680వ ర్యాంకు, డి.వివేక్‌వర్ధన్ 748వ ర్యాంకు, బి.రాజ్‌కుమార్ 805వ ర్యాంకు, బి.శ్రీనివాస్ 939వ ర్యాంకుతో మరెన్నో అద్భుత ర్యాంకులతో పాటు ఎం.అభిరామ్ ఫీజిక్స్‌లో 100కు 100 మార్కులు సాధించి 100 పర్సంటైల్ సాధించడం అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం. 1000 లోపు 14 ర్యాంకులు, 5000లోపు 40 ర్యాంకులు, 10000లోపు 70 ర్యాంకులు సాధించడం గర్వకారణం.

## ఐఐటీ-జేఈఈ మెయిన్స్ -2023 ఫలితాలలో

# శ్రీచైతన్య విద్యాసంస్థల విజయభేరి




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** శనివారం ప్రకటించిన ఐఐటీ -జేఈఈ మెయిన్స్ -2023 ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థులు అద్భుత మార్కులు సాధించారు. ఎన్.పవన్‌సూర్య 220, బీ.భవ్య 748, వల్లె బిందు 1482, యు.మోహన్‌సాయి 2347, బీ.సాయిచరణ్ 4652, ఆర్.ఆనస్యరెడ్డి 10299, యం.ఈశ్వర్‌నాయక్ 10,482, కే.మాధురి 10712 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు.

16లో...




# ఐఐటీ - జేఈఈ (మైన్స్)లో అల్ఫోర్స్ విజయకేతనం

మొదటి పేజీ తురువాయి..






450 మందికి పైగా విద్యార్థులు ఐఐటీ(ఏడీవీ) పరీక్షకు అర్హత సాధించడం అల్ఫోర్స్ మరో సంచలనం. ఐఐటీ(ఏడీవీ) జూన్ 4వ తేదీన జరిగే పరీక్షకు ఎంపికైన విద్యార్థులకు భారతదేశంలో ఉన్న అత్యుత్తమ అధ్యాపక బృందముచే ఉచిత కోచింగ్ ఇవ్వబడును. పటిష్ట ప్రణాలికతో విద్యా భోదన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల, అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. రాబోయే ఐఐటీ(ఏడీవీ) పరీక్షలో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి, ప్రతిష్టాత్మక ఐఐటీలలో సీట్లు సాధిస్తారని నేనే విశ్వసిస్తున్నాను. ప్రతి సంవత్సరము ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐఐటీ–జేఈఈ(మైన్) 2023 ఫలితాలలో జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులకు, వారి తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందిస్తు, ఇంతటి ఘనత విజయముకు తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఐఐటీ-జేఈఈ మెయిన్స్ -2023 ఫలితాలలో శ్రీచైతన్య విద్యాసంస్థల విజయభేరి

మొదటి పేజీ తురువాయి..




ఎస్.పవన్ సూర్య 99.98, యు.మోహన్‌సాయి 99.10, పీ.బిందు 99.08, డీ.హారిక 98.11, కే.మాధురి 96.60, డీ.వంశీకృష్ణ 95.38, ఆర్. అనన్యరెడ్డి 94.44, జీ.రామకృష్ణారెడ్డి 91.88 పర్సైంటైల్ సాదించినందుకు శ్రీచైతన్య విద్యాసంస్థలు అభినందనల వర్షం కురిపించారు. ఈ పరీక్షకు హాజరైన వారిలో 60 శాతం మంది విద్యార్థిని, విద్యార్థులు ఐఐటీ, అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడంలో శ్రీచైతన్య మరో సంచలనం సృష్టించింది. అనునిత్యం పర్యవేక్షణ, జేఈఈ మెయిర్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో అత్మస్థైర్యం నింపడం వలన ఈ రోజు ఇంతటి ఘన విజయం సాధించగలిగామని విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ .. శ్రీచైతన్య విద్యార్థులు ఐఐటీ మరియు మెయిన్స్‌లో సీట్లు సాధించడంతో తమ సత్తా చాటారని, రాబోయే అడ్వాన్స్ పరీక్షల్లో కూడా శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ సాధించి ప్రతిష్టాత్మక ఐఐటీలో సీట్లు సాధిస్తారని ఆకాంక్షించారు. సంస్థ స్థాపించిన నాటి నుండి ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు రాణిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అత్యున్నత ర్యాంకులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను, ప్రత్యేక్షంగా, పరోక్షంగా తోడ్పడిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ జగన్ మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, ఎజిఎం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

## మే 8లోపు జిల్లా మహిళా సాధికారత నందు ఒప్పంద ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మే 8లోపు జిల్లా మహిళా సాధికారత నందు ఒప్పంద ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ పరిధిలో ఏర్పాటు చేసే జిల్లా హబ్ మహిళా సాధికారతలో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగ నియామకానికి ఆసక్తి, అర్హత గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, డిసిక్ మిషన్ కో ఆర్డినేటర్ పోస్ట్ 1, జెండర్ స్పెషలిస్ట్ 1, ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ 1, మల్టీ టాస్క్‌సర్వేంట్ పోస్ట్ 1 ఖాళీగా ఉన్నాయని, ఓపెన్ క్యాటగిరిలోని మహిళలు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓపెన్ క్యాటగిరి మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లోవెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సంక్షేమ అధికారి కార్యాలయం రూం నెంబర్ 114లో సంప్రదించాలని, ఏకారణం లేకుండా నోటిఫికేషన్ రద్దు చేసే అధికారం కలెక్టర్‌కు ఉందని తెలిపారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పనులను పకడ్బందిగా నిర్వహించాలి

**భూపాలపల్లి, ఎప్రిల్29, ప్రభాతవార్త**

జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 సంబందించి దృవీకరణ పనులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. ప్రగతి భవన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ, ఎంపిఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ధేశించిన నాలుగు అంశాలను మన జిల్లాలోని ప్రతి గ్రామంలో వంద శాతం అమలు చేస్తున్నామని, వీటిని పరిశీలించేందుకు కేంద్ర బృందాలు వచ్చే జూలై మాసంలో వచ్చే అవకాశం ఉందని అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి చిన్న చిన్న లోపాలు లేకుండా చూడాలన్నారు. ఈ పథకం కింద సాలిడ్ వేస్ట్ మెనేజ్‌మెంట్, గ్రేవాటర్ మెనేజ్‌మెంట్, విజువల్ క్లీన్లీనేస్‌పై ప్రజలకు అవగాహన కల్పించటం వంటి అంశాలను పరిశీలించి మార్కులు అందించటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి పురుషోత్తం, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**జనగామ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రజకుల కోసం ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేయాలని చేపడుతున్న డిమాండ్ త్వరలో తీరనుందని మంత్రి దయాకర్‌రావు తెలిపారు. ఆత్మగౌరవం, సామాజిక భద్రత, ఉపాధిరక్షణ అనే అంశాలతో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర రక్షణ సదస్సులో భాగంగా రాష్ట్ర మూడవ మహాసభలను శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖల మంత్రి దయాక్‌రావు, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కడియం శ్రీహరి, బసవరాజుసారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రజకులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ సారథ్యంలో హైదరాబాద్‌లో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నారని, ఈ భవనంలో నిరుపేదలైన రజకులకు చదువుతోపాటు ఇతర కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలలో ధోబీగాట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా జనగామ 12వ వార్డులో 16వందల గజాలతో దోబీగాట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, మెడికల్ ఆస్పత్రి ఇన్‌చార్జి డా.సుగుణాకర్‌రాజు, రజకవృత్తిదారుల సంఘం నాయకులు, రజక వృత్తిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

**దుగ్గొండి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ వెంకటరమణ అన్నారు. మండల ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్‌ను పరిశీలించారు. న్యూట్రీషన్ గదిని పరిశీలించారు. గర్భవతులకు పోషక ఆహార కిట్ల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వంద శాతం కాన్పులు అయ్యేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం పారితోశికం మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. అనంతరం సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ కిరణ్‌రాజ్, జిల్లా ఆప్తాలమిక్ అధికారి ప్రతాపగిరి ప్రసాద్, హెచ్ఈవో సాంబయ్య, హెచ్‌వో మేరి, హెచ్‌వి వాణిలు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ థియేటర్‌లో అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీనివాస్ థియేటర్‌లో అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించామని పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉదయం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీనివాస్ థియేటర్‌లో అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన జాగ్రత్తలను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ అదనపు ప్రధాన అగ్నిమాపకుడు ఎండి.సిరాజోద్దీన్, వాహన చోధకుడు జి.శ్రీనివాస్, అగ్నిమాపకులు బి.శ్రావణ కుమార్, పి.నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

## ఎంజిటి శిక్షణ తరగతుల ముగింపు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణిలో పని చేస్తున్న ఇంటర్నల్ ఉద్యోగులకు 2022 ఎంజిటి (మెనేజ్మెంట్ గ్రాడ్యుయేషన్ ట్రైనీ) 29 పోస్టులకు నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి ఈ నెల 17 నుంచి 12 రోజుల పాటు స్థానిక నిమ్‌లోని శిక్షణ కేంద్రంలో నిర్వహించిన ఇండెక్షషన్ శిక్షణ తరగతులను శనివారం ముగిశాయి. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ హాజరై మాట్లాడారు. శిక్షణలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, బొగ్గు నాణ్యత, ఎస్‌డిఎల్, ఎల్‌హెచ్‌డి యంత్రాలు, లాంగ్వాల్, పర్యావరణం, హెల్త్ అండ్ మెడికల్, పౌర సంబంధాలు, టర్మినల్ బెనిఫిట్స్, రెస్క్యూ, ఐటి సర్వే తదితర అంశాలపై శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని, ఈ శిక్షణలో 29 మంది ఎంజిటి, ఒక సర్వే ట్రైనీ పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో నిమ్ డిజిఎం ఎస్డీ హుస్సేన్, ఇఇ అండ్ ఎం బాపిరెడ్డి, శిక్షణకు వచ్చిన ఎంజిటి ట్రైనీ పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముత్తారం మండల ప్రజాప్రతినిధులు



**ముత్తారం, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను ముత్తారం మండల ప్రజాప్రతినిధులు శనివారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు కలిసి, పూలబొకే అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. కలిసిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, ఉప సర్పంచ్ భాను, మాజీ సర్పంచ్ చెలుకల అశోక్, ఎంపివో వేణుమాదవ్, బిఆర్ఎస్ నాయకుడు మధు, సదానందం తదితరులున్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంఎల్‌హెచ్‌పిలు

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని మచ్చుపేట, ఖమ్మంపల్లి గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులుగా మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పిలు) శనివారం బాధ్యతలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మచ్చుపేట ఎంఎల్ హెచ్‌పిగా బొల్లం దీప్తి, ఖమ్మం పల్లి ఎంఎల్‌హెచ్‌పి గా బియ్యాని లావణ్య లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య సిబ్బంది వారిని అభినందించారు.





## అన్నదాతలు అధైర్యపడవద్దు

### - ఎంపీపీ జనగామ శరత్‌రావు

### - ప్రకృతి వైపరీత్యాల వల్లే రైతులకు ఇబ్బందులు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ళ వానలతో రైతులకు తీరని నష్టం వాటిల్లిందని ఆ నష్టాన్ని అంచనా వేస్తున్న అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక అందిస్తున్నారని తెలిపారు. రైతుబిడ్డ అయిన సీఎం కేసీఆర్ రైతు కష్టాలు తెలిసిన వారు కావున తప్పక నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రాశులుగా ఉన్న ధాన్యం తడిసిందని అన్నదాతలు ఆవేదన చెందవద్దని కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉన్న ధాన్యం ఆఖరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేయడం సరైంది కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, దమ్మ రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, గూడూరి భరత్, మెంగని మనోహర్, కోడె శ్రీనివాస్, శీలం స్వామి, నవాజ్, కోడె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## అంటరానితనం నిర్మూలనకు కృషిచేయాలి

### - మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్

*చందుర్తి, ప్రభాతవార్త :*

గ్రామాల్లోని అంటరానితనం నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవాన్ని) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంటరానితనాన్ని ప్రదర్శిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. తహసీల్దార్ మహమ్మద్ మజీద్ మాట్లాడుతూ గ్రామాఇల్లో కులమత బేధం లేకుండా ప్రతిఒక్కరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈ సందర్భంగా కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, సర్పంచ్ ఏనుగుల జమున, వార్డు సభ్యులు దువ్వ నాగవ్వ, బోడపట్ల కుంటయ్య, దావ రమేష్, ఎల్లా విజయ, దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే రుద్రంగి మండలం దెగావత్ తండాలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రభాకర్, ఉపతహసీల్దార్ మల్లయ్య పాల్గొన్నారు.



## జూనియర్ ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల నిరవదిక సమ్మె

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గంభీరావుపేట మండల జూనియర్ పంచాయతీ మరియు ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట నిరవదిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వినీల్‌రెడ్డి మాట్లాడుతూ నోటిఫికేషన్ మొదట్లో మూడు సంవత్సరాల ప్రొహిబిషన్ అని పేర్కొని అసెంబ్లీలో ముఖ్యమంత్రి మరో సంవత్సరం పొడగించడం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ పూర్తయిన ఉద్యోగులు రెగ్యూలరైజ్ చేయకపోవడం విచారకరమన్నారు. జూనియర్ మరియు ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలన్నారు. ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలని విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాలలో కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యదర్శులకు సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ వర్తింపజేయాలన్నారు. టిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవదిక సమ్మె చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిరవదిక సమ్మెలో మండలానికి చెందిన పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవదిక సమ్మె

### - పంచాయతీ కార్యదర్శుల రెగ్యూలరైజేషన్ జీవోను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త :*

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం నిరవదిక సమ్మె చేపట్టారు. ఈ మేరకు జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యూలర్ చేసే జీవోను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబెషనరీ సమయం పూర్తయినా, రాష్ట్ర సర్కార్ రెగ్యూలర్ చేయడంలో కాలయాపన చేస్తోందన్నారు. వెంటనే రెగ్యూలర్ చేస్తూ జీవోను విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు తమ నిరవదిక సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. 4 సంవత్సరాల ప్రొబెషన్ పీరియడ్‌ను ఈ సర్వీస్‌లో కలపాలని పేర్కొన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు ఎంపిడివో లచ్చాలు, సూపరిండెంట్ విజయేందర్‌రెడ్డిలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.



## చందుర్తిలో పంచాయతీ కార్యదర్శుల నిరవదిక సమ్మె

*చందుర్తి, ప్రభాతవార్త :*

తమ ఉద్యోగాలను రెగ్యూలర్ చేయాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు శనివారం నిరవదిక సమ్మె చేపట్టారు. మండల పరిషత్‌కార్యాలయం ముందు చందుర్తి, రుద్రంగి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవదిక సమ్మె చేపట్టారు. తమను రెగ్యూలర్ చేయడంతో పాటు నాలుగు సంవత్సరాల సర్వీస్‌ను కలపాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి సందీప్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు మద్దతు తెలిపారు. ఈ సమ్మెలో రుద్రంగి మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, చందుర్తి రుద్రంగి మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

### -రెండో రోజు నిరవధిక సమ్మె

### -పలువురి సంఘీబావం

*కోనరావుపేట,ప్రభాతవార్త*

పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలని మండల పంచాయతీ కార్యదర్శుల కమిటీ అధ్యక్షుడు అనిల్ డిమాండ్ చేశారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేస్తున్నామని అన్నారు. పొద్దంతా ప్రజలకు సేవ చేస్తున్నామని, కష్ట, నష్టాలకు ఓర్చి విధులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నేరవేర్చి తమ న్యాయమైనా డిమాండ్‌ను సానుకులంగా పరిష్కరించాలని ఆయన కోరారు. తమ ఉద్యోగాలను వెంటనే పర్మినేంట్ చేసి, అదుకోవాలని ఆయన కోరారు. వీరి దీక్ష ఎంపీవో రాజు సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో మెగా వైద్య శిబిరం

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త :*

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నిర్వహిస్తున్న వైద్య శిబిరాలతో నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం చేరువ అవుతుందని మెడికవర్ ఆసుపత్రి




అడ్మినిస్ట్రేటర్ గుర్రం కిరణ్ అన్నారు. తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో మందులతో పాటు ఉచితంగా టెస్టులు చేస్తారని తెలిపారు. పేద ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. మెడికవర్ ఆసుపత్రి వారు 100 మందికి ఈసీజీ, బీపీ, షుగర్, పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. ఖదీజ, ఆసుపత్రి ఎక్జిక్యూటివ్ లక్ష్మీరాజ్యం, క్యాంప్ కోఆర్డినేటర్ కిరణ్, వైద్య సిబ్బంది, ఉపసర్పంచ్ సాయిరాం, వార్డు సభ్యులు మహేందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

### - సర్పంచి దుమ్ము అంజయ్య

*చందుర్తి, ప్రభాతవార్త :*

తెలంగాణ ఆర్టీసీవారు ప్రవేశపెట్టిన రాయితీ బస్‌పాసులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి దుమ్ము అంజయ్య అన్నారు. చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో వికలాంగులకు రాయితీ బస్ పాస్‌లను గ్రామ సర్పంచి దుమ్ము అంజయ్య శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ వికలాంగులకు రాయితీ బస్సు పాసులు అందజేయడం అభినందనీయమన్నారు. వేములవాడ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో గ్రామంలోని వికలాంగులకు రాయితీ బస్సు పాసులను సొంత డబ్బులతో సర్పంచ్ అంజయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది శ్రీనివాస్, రఘు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఇండ్ల స్థలాలు వచ్చేదాకా భూమిని వదలం

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని సంగెం రోడ్‌లోని జమ్మిగద్దె వద్ద గల 922, 923 సర్వే నెంబర్‌లో 52ఎకరాల భూమి ఎట్టి పరిస్థితుల్లో వదలబోమని వేలాది మంది ఇళ్ల స్థలాల వాసులు ఆర్డీఓకు స్పష్టం చేసినట్లు సీపీఎం జిల్లా పోరాట కమిటీ సభ్యులు తెలిపారు. ఇళ్ల స్థలాలు తమకు కేటాయించాలని లేని పక్షంలో అక్కడే నివాసం ఉంటామని కోరుతూ ఆర్డీఓకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీట రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి పౌరుడికి ఇండ్ల స్థలాలు ఉండాలని న్యాయస్థానమే చెప్పడం జరిగిందన్నారు. భారతదేశంలో ప్రతి మనిషికి జీవించే హక్కు ఉందని స్పష్టంగా పేర్కొనబడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు నెరవేర్చనందున్నే ప్రభుత్వ భూమిలో వందలాది మంది గుడిసెలు వేసుకోవడం న్యాయమైన చర్యలని, రెవెన్యూ సిబ్బంది గుడిసెలను తొలగించడం దారుణమని సీపీఎం ఇళ్ల స్థలాలు సాధించే వరకు అండగా ఉంటుందని హామి ఇచ్చారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం నుండి మూడ కిలోమీటర్ల పాటూ సంగెం రోడ్డు పూలే, అంబేడ్కర్‌నగర్ ఇండ్ల స్థలాల వరకు కాలినడకన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ గుమ్మడి రమేష్, సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన, పోరాట కమిటీ సభ్యులు రజియాసుల్తానా, చిలుక ఉమా, పిట్టల హేమలత, జిల్లా మమత, రిహాన బేగం, తోట జ్యోతి, గోపి తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ ఎంఎల్ ప్రజాపంథాలో చేరిన నేతలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

సీపీఐ ఎంఎల్ న్యూడెమెక్రసీలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుడు, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సీపీఐ ఎంఎల్ ప్రజాపంథాలో చేరారు. స్థానిక ఐబి గెస్ట్




హౌజ్‌లో సమావేశం నిర్వహించగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యుడు ఆరెల్లి భీమయ్య, డివిజన్ నాయకులు శ్రీనివాస్, బీడీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు ఎండి.జాకీర్, మహేందర్, శంకర్, కరీం, అశోక్, బుచ్చన్న, స్వామి, అమేర్‌లు ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ప్రభాకర్, నంది రామయ్య, సారా సురేష్‌ల ఆధ్వర్యంలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కాసందర్భంగా రాష్ట్ర నాయకులు వి.ప్రభాకర్, నంది రామయ్యలు మాట్లాడుతూ సీపీఐ ఎంఎల్‌లో ఉన్న విధానాలను విభేదించి ప్రజాపంథాల్లో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి భీమయ్య, జిందం ప్రసాద్, జుపాల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# కార్యదర్శులను వెంటనే క్రమబద్దీకరించాలి

**కథలాపూర్, ప్రభాతవార్త**

కార్యదర్శులు నాలుగు సంవత్సరాల నుండి కొనసాగుతున్న వారినీ క్రమబద్ధీకరణ చేయకపోవడం సరికాదని, క్రమబద్ధీరణ తొందరగా పూర్తి చేయాలని కార్యదర్శుల సంఘ అధ్యక్షుడు మోహన్ అన్నారు. మండల కేంద్రంలో జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరుతూ చేపడుతున్న నిరసన దీక్షలకు పలు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యదర్శులకు సీనియర్ పేస్కేల్ వర్తింపజేయాలని, ఓపీఎస్‌లను జేపీఎస్సీలుగా కన్వర్ట్ చేసి వెంటనే రెగ్యూలర్ చేయాలన్నారు. గ్రామాలలో గ్రామ పంచాయితీ పాత్ర కీలకమని, ఇప ్పటివరకు కార్యదర్శులపై చిన్నచూప చూడడం, పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్సా రెడ్డి, కాంగ్రెస్ పార్టీమండలాధ్యక్షుడు కాయితీ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, బీఎస్పీ అధ్యక్షుడు శేఖర్, బీఎస్పీ జిల్లానాయకులు నీలకంఠం, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# బొడ్డు సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలి

**కథలాపూర్, ప్రభాతవార్త**

గత 20రోజుల క్రితం మండలంలోని తక్కల్లపల్లి గ్రామానికి చెందిన బొడ్డు సాగర్ అనే దళిత యువకుడు అనుమానస్పందంగా మృతి చెందాడని,



ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని కథలాపూర్ మండల అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ మరణానికి పరోక్షంగా కారకులైన జేసీబీ ఓనర్ ఏనుగు ఆదిరెడ్డి, జేసీబీ డ్రైవర్ జుంబర్తి ప్రవీణ్‌లను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. సాగర్ విషయంలో పోలీసులు నిర్లక్ష్యం వహించడాన్ని నిరసిస్తూ అఖిలపక్ష పార్టీ నాయకులు బొడ్డు సాగర్ కుటుంబానికి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, పరిహరిప్రసాద్, కల్లెడ గంగాధర్, జిల్లా దళిత మోర్చానాయకులు మొలిగె శ్రీనివాస్, బీఎస్పీ మండలాధ్యక్షుడు తెడ్డు శేఖర్, పాలెపు సంజీవ్, బాలె నీలకంఠం, నాయకులు రాజేష్, రాజం, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను చెల్లింపులో కోరుట్ల మున్సిపల్ మొదటిస్థానం

**కోరుట్ల, ప్రభాతవార్త**

ముందస్తు ఆస్తిపన్ను (5 శాతం రాయితీ) చెల్లింపులో కోరుట్ల మున్సిపాలిటీ జిల్లాలో మొదటి స్థానంలో ఉంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైనందున ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్నును ముందుస్తుగా చెల్లించిన వారికి ప్రభుత్వం 5శాతం రాయితీ కల్పించబడిందన్నారు. కోరుట్ల మున్సిపాలిటీలో మొత్తం ఆస్తి పన్ను రూ. 393.91లక్షలకు గానూ రూ. 141.00లక్షలు వసూలు చేసి 40.40శాతంతో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. 5శాతం రాయితీతో ఆస్తి పన్ను చెల్లించుటకు ఇంకా ఒక్కరోజు మాత్రమే సమయం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.






# విద్యార్థులకు సర్టిఫికేట్ల ప్రధానోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త**

మాస్టర్ మైండ్ కంప్యూటర్ (ఎడ్యుకేషన్ 5వ జెనరేషన్ ఐకాన్ 3.0ఫాస్ట్) వారి కేంద్ర ప్రభుత ్వ ఆమోదిత సర్టిఫికేట్ల ప్రధానోత్స వ కార్యక్రమం స్థానిక




కావేరి గార్డెన్స్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ శివప్రసాద్ మాట్లాడుతూ ఒక సాధారణ విద్యార్థినీ ప్రతిభావంతుడైన విద్యార్థిగా తీర్చిదిద్దేందుకు స్కిల్స్ మాస్టర్ మైండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారికి మాత్రమే సాధ్యమౌతుందన్నారు. జగిత్యాల జిల్లాలోనే అగ్రగామి కంప్యూటర్ శిక్షణ సంస్థగా మాస్టర్ మైండ్ ఎదిగిందన్నారు. అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన కంప్యూటర్ శిక్షణ అందించడం మాకు ఎంతగానో గౌరవమన్నారు. ఈ కార య్రక్రమంలో ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల నిర్వాహకులు అంజయ్యగౌడ్, ఆకుల రాజేష్, బండి మహదేవ్, కాలిద్ పాషా, నరేష్, ప్రవీణ్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నూతన కమిటి ఎన్నిక

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని చిన్నమెట్‌పల్లి శ్రీఆభయాంజనేయ స్వామి దేవాలయ



నూతన కమిటిని శనివారం ఎన్నుకున్నారు.దేవాలయ అధ్యక్షుడిగా నాగులపెల్లి అశోక్,ఉపాధ్యక్షుడిగా కాయితి నర్సయ్య,కార్యదర్శిగా దుంపేట స్వామి,సహాయ కార్యదర్శులుగా కొట్టాల మహిపాల్,లద్దూరి రమేష్,అర్గనైజింగ్ కార్యదర్శిగా ఎలేటి రాజు,కోశాధికారిగా నూతిపెల్లి ముత్తయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు,ముత్తయ్య,పీఏసీఎస్ చైర్మెన్ బండి భూమయ్య,దేవాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జరిమానా

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 14 మంది మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి అనంతరం శనివారం హుజురాబాద్ మేజిస్ట్రేట్ ముందు హజరు పరచగా 14వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతూ పట్టుబడిన ప్రమాదాలకు గురైన తల్లిదండ్రులపై చర్యలు తీసుకోబడునని వివరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, వాహనదారులు త్రాగి వాహనాలు నడుపరాదని, వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు కలిగి ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. మద్యం తాగి వాహనాలు నడిపినట్లుతే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడమే గాక, లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేయడంతో పాటు బైలు శిక్ష పడే అవకాశం ఉంటుందని వివరించారు.

జగిత్యాల వార్త

## కొత్తపేట సొసైటీ సెంటర్లో ధాన్యం కాంట పెట్టాలని రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో పిఎస్ సెంటర్లో ధాన్యం కొనుగోలు చేయాలని ధాన్యం కాంటలు కావాలని రైతులు రోడ్డుపై ధర్నాకు దిగారు.అందుకు ఎమ్మార్వో వచ్చి గవర్నమెంట్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.అనంతరం ఎమ్మార్వో ఆఫీస్‌కు వెళ్లి వినతిపత్రం రైతులు సమర్పించారు. ధర్నాలో గ్రామ సర్పంచ్ కొమ్ము రాంబాబు,గుండేటి శంకరయ్య, బోయినపల్లి బుచ్చారావు,దామోదర్‌రావు,మేదరి శంకరయ్య, తీగుళ్ల లక్ష్మారెడ్డి,తీగుళ్ల విజయరెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిసి జనగణనపై తీర్మానం
# ఆదర్శనీయం
### టిబిసి జేఏసి అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

బిసి జనగణన వెంటనే చేపట్టాలని కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ ప్రతినిధుల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కె.తారకరామారావు తీర్మానం ప్రవేశపెట్టడం దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదర్శనీయమని టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో సంఘ కార్యాలయంలో టిబిసి జేఏసి జిల్లా స్థాయి సమావేశం బిసిల సంక్షేమం, సమస్యల పరిష్కారం అంశాలపై జరిగింది.ఈ సంద ర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిసిల జనగణన చేపట్టాలని చట్ట సభల్లో రిజర్వే షన్లు కల్పించాలని,కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తేనే బిసిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి సమస్యలు పరిష్కారం కావడానికి దోహద పడుతుం దన్నారు. తెలంగాణ తరహాలో దేశవ్యా ప్తంగా బిసిల సంక్షేమం కోసం ఏటా నిధులు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కేటాయింపులు చేయాలని అన్నారు..ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి న్యాయవాది క్యాస రఘునందన్ రెడ్డి,జిల్లా యువజన జెఏసి అధ్యక్షులు కూసరి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పంబాల రాంకుమార్, మహిళా జేఏసి అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, సింగం పద్మ,ఉమ్మడి జిల్లా విద్యార్థి జెఏసి అధ్యక్షుడు దోనూరి భూమాచారి, జిల్లా, డివిజన్, మండలాల టిబిసి జేఏసి సంక్షేమ, యువజన, మహిళా, విద్యార్థి, ఉద్యోగ, ఉపా ధ్యాయ, కార్మిక, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త :

రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ధర్మపురి మండలం నర్సయ్యపల్లె గ్రామంలో శనివారం ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి శ్యాం ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఇట్టి సలహా కేంద్రం ప్రారంభించడం జరిగిందని, ఎల్లప్పుడు రైతులకు న్యాయపరంగా సలహాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ సంస్థ ద్వారా న్యాయపరంగా సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసి చైర్మన్ రాజేష్, న్యాయవాదులు నిరంజన్, రాజేష్, కార్తీక్, రమేష్,పాల్గొన్నారు.

# కష్టపడితేనే ఆర్టీసికి మనుగడ

### జగిత్యాల డిపో మేనేజర్ నరసప్ప

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

నష్టాలలో ఉన్న ఆర్టీసిని కాపాడుకునేందుకు ప్రతి ఉద్యోగి కష్టపడితేనే సంస్థ క్లిష్ట పరిస్థితి నుండి బయట పడుతుందని జగిత్యాల డిపో మేనేజర్ నరసప్ప అన్నారు.శనివారం జగిత్యాల డిపో ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో డిపో మేనేజర్ నరసప్ప పాల్గొని మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న సంస్థను పరిరక్షించుకునేందుకు ఆర్టీసి ఎండి సజ్జనార్ ప్రారంభించిన అపాయంలో ఉపాయంను ఆలోచించుకోవాల్సి న పరిస్థితి ప్రతి ఉద్యోగిపై ఉందన్నారు.ప్రతి కండక్టర్,డ్రైవర్ ప్రయా ణికుడిని ఓ ప్యాసింజర్‌లా చూడకుండా సంస్థకు వినియోగదారునిలా మెరుగైన సేవలు అందిం చాల్సి న అవసరం ఉందన్నారు.ఆర్టీసి అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని వారికి వివరిస్తూ వారు ఆయా పథకాల్లో చేరేలా చూడా లన్నారు. ప్యాసింజర్ల పట్ల ఆర్టీసి ఉద్యోగులు మర్యాద పాటిస్తూ వారు ఆపమన్నచోట బస్సులు నిలిపి దింపాలన్నారు.ప్రతి నెల అప్పులు తెచ్చుకొని జీతాలు తీసుకోకనే పరిస్థితి కాకుండా బోనస్‌లు అందుకునేలా సంస్థ పురోభివృద్ధికి ప్రతి కండక్టర్ డ్రైవర్‌కు కృషి చేయాలన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి నిత్యం ప్రయాణించే ప్రయాణికుల పట్ల



కూడా కండక్టర్, డ్రైవర్లు గౌరవంగా మెదగాలన్నారు. మెరుగైన సేవలు అందించేందుకు సంస్థకు చెందిన ఉద్యోగులను గ్రామాల్లో విలేజ్ బస్ ఆఫీసర్లను నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) విజయలక్ష్మి,అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానిక్)కవితా రెడ్డి సిఆర్‌సి వినయ్ కుమార్,సేఫ్టీ వార్డెన్ సదానందంతో పాటు ఎస్‌జె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నష్టాల్లో ఉన్న సంస్థను లాభాలకు తెచ్చే భాధ్యత ఉద్యోగిదే**

**ట్రైనర్ పవన్ వావిలాల**

నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీ సంస్థను లాభాల్లోకి తెచ్చుకునే బాధ్యత ఉద్యోగిపైనే ఉంటుందని ట్రైనర్ పవన్ వావిలాల తెలిపారు. జగి త్యాల ఆర్టీసి డిపోలో ప్రముఖ లైఫ్ స్కిల్ ట్రైనర్లు రాజేంధర్ బోండ్ల,పవన్ వావిలాల,నరేష్ కొలగాని ఆధ్వర్యంలో గత 8 రోజులుగా, 600 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.లైఫ్ స్కిల్స్ ట్రైనర్లు, కస్టమర్ రిలేషన్, సంస్థ ఉద్యోగి అనుభంధం,సంస్థ కస్టమర్‌కు ఉద్యోగి ఏ విధంగా వారది అవుతారు. వ్యక్తిగత ఆరోగ్యం,సంస్థ పరిరక్షణ తదితర అంశాలపై 8 రోజులుగా వర్క్ షాప్ నిర్వహించారు.ముగింపు సమా వేశంలో పలువురు ఆర్టీసి ఉద్యోగులు మాట్లా డుతూ ఈ శిక్షణ ప్రతి ఉద్యోగికి ఎంతో ఉపయో గపడు తుందన్నారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఆర్టీసి డిపో మేనేజర్ నరసప్ప,ఆఫీసర్లు,ఉద్యోగులు ట్రైనర్లను ఘనంగా సన్మానించి సత్కరించారు.



# కాంగ్రెస్ హాయంలోనే దళితుల అభివృద్ధి

### పచ్చి అబద్ధాలకు కేరాఫ్ బిఆర్ఎస్ పార్టీ
### జీవన్ స్థాయిని లెక్కించే స్థాయిలో మీరు లేరు
### ఇష్టారీతిలో మాట్లాడితే ఊరుకోము
### దళితులకు కాంగ్రెస్ ఎంతో ఇచ్చింది
### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కాంగ్రెస్ హాయంలోనే దళితులు అభివృద్ధి చెందారని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులకు ఎంతో చేసిందన్నారు.ఒక దళితులకు ఎన్నో అవకాశాలను కల్పించారని జీవన్‌రెడ్డి సహకారంతో నేనీ పోజిషన్లో ఉన్నానని అడ్లూరి అన్నారు.మొన్న దళితబంధు పథకంలో అక్రమాలకు పాల్పడిన వారి చిట్టా ఉందని ముఖ్యమంత్రి అంటే ఆ విషయమై ఎమ్మెల్సీ మాట్లాడా రన్నారు. ఇందులోనూ ముఖ్యమంత్రిని అన్‌పార్లమెంట్ భాషలో మాట్లాడలేదని కేవలం దళితులకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులను ఎందుకు ఖర్చు చేయలేదని జీవన్‌రెడ్డి ప్రశ్నించారన్నారు.కానీ చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జగిత్యాల మీడియా సాక్షిగా జీవన్‌రెడ్డి పచ్చి అబద్దాలు ఆడుతున్నారని,స్థాయి మరిచి మాట్లాడుతున్నాడని ఆరోపించా రన్నారు. అనంతరం చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మెడిపల్లి సత్యం మాట్లాడుతూ ఆరెస్సెస్ నుండి ఆరెస్యూ వరకు కమ్యూనిస్టుల నుంచి కాంగ్రెస్ పార్టీ వరకు ఆదరించే ఒకే ఒక వ్యక్తి జీవన్‌రెడ్డి అన్ని అన్నారు.కులాలకు,మతాలకు అతీతంగా తెలంగాణ సమాజం చేత గౌరవించబడుతున్న



నాయకుడు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అని,ఇలాంటి నాయకుడిపై చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ స్థాయి మరిచి మాట్లాడారని,నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీ దళితులకు ఎం చేసిందో చెప్పాలని,దళితున్ని ముఖ్య మంత్రి చేస్తానని,మూడెకరాల భూమి నిస్తానని, చెప్పి దళితులను మోసం చేశారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ దళితులను కేవలం ఓటర్లుగా మాత్రమే చూస్తున్నదని,బిఆర్ఎస్ ఓట్ల రాజకీయం చేస్తున్నదని మండిపడ్డారు.రాజకీయ చరిత్ర కలిగిన జీవన్‌రెడ్డిపై ఇంకోసారి అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని రవిశంకర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సత్యం హెచ్చరించారు.బండ శంకర్ మాట్లాడారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు దుర్గయ్య,నక్క జీవన్,నాయకులు మున్న,గుండా మధు,బీరం రాజేష్,రమేష్‌బాబు,తోపాటు పలువురు ఉన్నారు.

## బదిలీలు,పదోన్నతులు చేపట్టకుంటే పాఠశాల విద్య నాశనమే

### జాతీయ విద్యా విధానం -2020ని రద్దు చేయాలి
### టిఎస్‌యు టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో టిఎస్‌యు టిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను దాదాపు 27 వేల సబ్జెక్టు టీచర్,పర్యవేక్షణ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే పాఠశాల విద్యపూర్తిగా నాశనం అయ్యేలా ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం 2020 ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.పదవ తరగతి పాఠ్యాంశంలో డార్విన్ పరిణామ సిద్ధాంతం తొలగించడం అంటే శాస్త్రీయతను కాదని భవిష్యత్ తరాలను మూఢ విశ్వాసాల వైపుకు తీసుకువెళ్లడమేనని అన్నారు. బదిలీల సమస్య కోర్టులో ఉన్నందున,ప్రమోషన్లు ఇచ్చుటకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని,లేనిచో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు నాణ్యమైన విద్య అందే అవకాశం లేదని అన్నారు.పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవేల శ్యాంసుందర్,అంబటి భూమేశ్వర్, ఉపాధ్యా క్షురాలు అయిటి సుశీల,కోశాధికారి బన్నా, కార్యదర్శుల ప్రసాద్, ఆగమయ్య, శ్రీధర్, బొల్ల శంకర్,ఎంఎస్‌టిఎఫ్ బాధ్యులు ప్రవీణ్ కుమార్, వివిధ మండలాల బాధ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# సహకార కేంద్ర బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

-- మల్యాల కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ రేవంత్

మల్యాల, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తున్నట్లు మల్యాల కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ రేవంత్ తెలిపారు. తమ బ్యాంక్‌లో డిపాజిట్ల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని 7.25 శాతం వడ్డీ సీనియర్ సిటిజన్ లకు 7.75 శాతం వడ్డీ ఇతర బ్యాంకుల కంటే అధికంగా అందజేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయ రైతులకు పంట రుణాలను అందజేయడంతో పాటు ఇతర సేవలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మేనేజర్ వివరించారు. అందులో భాగంగానే కేడీసీసీ బ్యాంక్ పేటీఎం, గూగుల్ పే యూపిఐ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. తమ బ్యాంక్ ఖాతాదారునికి బ్యాంక్ రిజిస్ట్రేషన్ ద్వారానే ఏటిఎం, గూగుల్ పే ద్వారా నెట్ బ్యాంకింగ్ సౌకర్యం కలుగు తుందన్నారు. అంతే కాకుండా బంగారు ఆభరణాలపై వ్యక్తిగత హామీపై రుణ సౌకర్యం కల్పించినట్లు, డిపాజిట్ చేసిన వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా ఉందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా రైతులు వివిధ సహకార సంఘాల ద్వారా పొందిన రుణాలను సకాలంలో చెల్లించి మళ్ళీ రుణాలు పొందాలని ఆయన సూచించారు.

## కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో మే నెల 14న జరగనున్న పెద్ద హనుమాన్ జయంతికి సంబంధించిన గోడ పత్రులను శనివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆలయ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టంకశాల అశోక్, ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ మారుతి, జడ్పీటీసీ కొండపలకల రామ్ మోహన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టీఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ జూన్ సురేందర్, నర్సయ్యలు పాల్గొన్నారు.

## గెల్లుకు శుభాకాంక్షలు తెలిపిన సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర కమిటీ

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ ఉద్యమకారుడు విద్యార్థి నాయకుడు, బహుజన బిడ్డ, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా శనివారం హైదరాబాద్ టూరిజం ప్లాజాలో సర్వాయిపాపన్న మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ.... నిఖార్సయిన ఉద్యమకారుడికి ఈ పదవి వల్ల అరుదైన గౌరవం దక్కిందని, యువకుడైన శ్రీనివాస్ యాదవ్ భవిష్యత్ లో మరెన్నో పదవులు అధిరోహించి అణగారిన వర్గాలకు సేవ చేయాలని సర్వాయి పాపన్న కోటలు పర్యాటక కేంద్రాలు చేయడానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్, టూరిజం మంత్రి శ్రీనివాస్ గౌడ్ సహకారంతో త్వరలో పాపన్న ఏలిన కోట భువనగిరి కోటను టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి చేయటానికి ప్రతిపాదన ఉందని, అలాగే సర్వాయిపాపన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలు కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం సోమన్న గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకుల వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గండి రంజీత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బొర్ర రమ, మామిడి శేఖర్‌లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట పార్టీ శ్రేణులు ఉన్నారు.

## తారు రోడ్డు పునర్నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త:



గ్రామీణ ప్రాంతాల్లో సైతం రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు గాను తారు రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. శనివారం ఆయన మల్యాల మండల కేంద్రం నుండి తాటిపల్లి వరకు రూ. 2 కోట్ల 48 లక్షలతో తారు రోడ్డు పునర్నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పల్లెలు ప్రగతి బాటలో నడిపించేందుకు ముఖ్యమైన రహదారులు అభివృద్ధి పరిచేందుకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. పల్లె ప్రకృతి వనంతో పాటు క్రీడా ప్రాంగణాలను కూడా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్పీటీసీ కొండపలకల రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, టీఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, మల్యాల ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దళిత బంధు లబ్ధిదారులపై విచారణ జరిపించండి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



దళితుల సంక్షేమం కోసం ఉద్దేశించిన దళిత బంధు పథకం మంజూరులో కమీషన్లు తీసుకున్న సందర్భాలపై మండల లబ్ధిదారులను విచారించాలని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి, తిమ్మాపూర్ తహశీల్దార్ కనకయ్య కు వినతి పత్రం ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన దళిత బంధు పథకంలో ఎమ్మెల్యేల నేతృత్వంలో అవకతవకలు జరిగినట్లు రాష్ట్ర సిఎం కేసీఆర్ అసహనం వ్యక్తం చేశారని అందుకే ఈ విచారణ కోరుతున్నట్లు తెలిపారు. మండలంలోని దళితులకు దళిత బంధును వెంటనే అమలు చేసి దళితులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు ఎడమ సత్యనారాయణ రెడ్డి, మండల దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, జిల్లా ఈసీ మెంబర్ కామెర రవీందర్, కనకం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోరుబావి మోటర్ తీస్తుండగా వ్యక్తి మృతి

కోరుట్లరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని అయిలాపూర్ గ్రామ శివారు గల తోటలో బోరుబావి మోటర్ మరమ్మత్తు చేస్తుండగా చైన్‌బ్లాక్ తెగి ప్రమాదం శనివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం యూసుఫ్‌నగర్ గ్రామానికి చెందిన అమంది గంగాధర్, బొద్దుల సత్యనారాయణలు ఇరుక్కున్న బోరుబావి మోటర్‌ను తీసున్న క్రమంలో గంగాధర్ తలపై చైన్‌బ్లాక్ తెగి పడడంతో మృతి చెందాడు. పక్కన ఉన్న సత్యనారాయణ తీవ్ర గాయాలయ్యాయి, మృతుడు గంగాధర్ కు భార్య, కొడుకు కూతరు ఉన్నారు. ఘటన స్థలానికి చేరుకొని దర్యప్తు చేస్తున్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వం చిన్న చూపు

మల్యాల, ప్రభాత వార్త:



గ్రామ పంచాయతీల నిర్వహణలో మూల స్తంభాలైన పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వం చిన్న చూపు వహిస్తుందని జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు విమర్శించారు. శనివారం ఆయన మల్యాల ఎంపిడివో కార్యాలయం ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. అరకొర జీతంతో క్షేత్రస్థాయిలో అనేక ఒత్తిడిలకు, మానసిక ఇబ్బందులు పడుతూ ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు సమన్వయకర్తగా ప్రజలకు తమ సేవలను అందిస్తున్నప్పటికీ వారిపై ప్రభుత్వం చిన్న చూపు చూపడం సరికాదని అన్నారు. మూడేళ్ళ కాలపరిమితితో ప్రొబేషనరీ పీరియడ్ ముగిసినప్పటికి మరో ఏడాది కాలపరిమితి పెంచి ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు జనగాం రాములు, ఓబిసి మోర్చా కార్యదర్శి రాచర్ల రాములు, నాయకులు పొన్నం మల్లేశం, మౌనిక్, శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, సొన్నాకుల శ్రీనివాస్, బందారి రాజు, గోపిరెడ్డి శ్రీకాంత్, వేణు, భరత్, చక్రం, గంగ స్వామి, టైటాస్, వినోద్ పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌లో పౌర హక్కుల దినోత్సవం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ సర్పంచ్ కాటిక వినోద అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించగా దీనికి ముఖ్య అతిథిగా మండల రెవెన్యూ అధికారి అక్బర్ విచ్చేసి భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.... రాజ్యాంగంలో కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలో ప్రజలంతా కుల, మతాలకు అతీతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో కిరణ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి, వార్డు సభ్యులు దొంత శంకర్, శ్రీనివాస్, విజేందర్, గ్రామ అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు గంగిపల్లి సంపత్, కవ్వంపల్లి అంజి, రొడ్డ మహేష్, దొంత కనకయ్య, దొంత తిరుపతి, రొడ్డ రమేష్, లక్ష్మయ్య, శంకరయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాధించుకున్న తెలంగాణలోను సమ్మె తప్పపాయే...

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఒప్పంద పంచాయతీ కార్యదర్శులు వారి డిమాండ్ల సాధనకై శాంతియుత నిరవదిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల జనుల సమ్మెతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోను సమ్మెలు చేసే పరిస్థితులు రావడం బాధాకరం అన్నారు. పల్లెల్లో నాలుగేళ్ళుగా ఎంతో కష్టపడి పనిచేసి పల్లెలను ప్రగతిపదం వైపు తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంచే అవార్డులను సాధించిన ఘనతలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎనలేనిదని, కానీ వారి హక్కులను మాత్రం ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జేపీఎస్‌లను రెగ్యూలర్ చేస్తూ వారి నాలుగు సంవత్సరాల ప్రొబెషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని, ఓపీఎస్‌లను జేపీఎస్‌లుగా కన్వర్ట్ చేస్తూ రెగ్యూలర్ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా క్యాడర్ స్ట్రేంత్ నిర్ధారించి ప్రకటించాలని, రాష్ట్రంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో బి.అశోక్, బి.మల్లికార్జున్, జి.లక్ష్మణ్, కె.పర్శరాములు, జి.వేణు, బి.సౌజన్య, డి.నవ్య, సిహెచ్.ఉష, ఆర్.గీత, కె.సౌజన్య, బి.సందీప్, ఆర్.సాయి, ఎన్.నరేందర్, ఎస్.రాజు, ఎన్.రాజు, వినయ్‌లు పాల్గొనగా సమ్మెకు దిగిన జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ నాయకులు చిట్నేని శ్రీనివాస్‌రావు, గుండవేణి తిరుపతి సమ్మెకు మద్దతు తెలిపారు.

# మేడే కార్యక్రమాలను విజయవంతం చేయండి

**- సిఐటియు టెక్స్‌టైల్ పార్కు పవర్‌లూం వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కోడెం రమణ పిలుపు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిఐటియు టెక్స్‌టైల్ పార్కు పవర్‌లూం వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కోడెం రమణ పిలుపునిచ్చారు. టెక్స్‌టైల్ పార్క్ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి కోడెం రమణ మాట్లాడుతూ మే 1న సోమవారం రోజున



కార్మిక హక్కుల పోరాట దినం ప్రపంచ కార్మిక దినోత్సవం 137వ మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో కార్మిక వర్గ ఐక్యత చాటే విధగా మేడే పోరాట అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ మే 1న ఉదయం 8 గంటలకు టెక్స్‌టైల్ పార్కు గేటు వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం, సాయంత్రం 4 గంటలకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ సమీపం నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కార్మిక మహా ప్రదర్శన డీజే ర్యాలీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, అక్కల శ్రీనివాస్, జెల్ల సదానందం, ఆడెపు శుభశేఖర్, రాజశేఖర్, రంగయ్య, రవి, నరహరి, మల్లేశం, నాగయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ట్రీ గార్డ్స్ ఏర్పాటుకు డబ్బులు చెల్లించాలి

**- పంచాయతీలో డబ్బులు లేనిది టీ గార్డ్స్ ఎలా తెచ్చేది...**

**- కోళ్ళమద్ది సర్పంచ్ ఆవేదన**

**- గంభీరావుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం**

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

చెట్ల చుట్టూ ట్రీ గార్డ్స్ ఏర్పాటుకు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తేనే చెట్లు నాటేందుకు ముందుకు వస్తామని కోళ్లమద్ది సర్పంచ్ ఏనుగు కేశవరావు అన్నారు. ఎంపీపీ వంగ కరుణ అధ్యక్షతన శనివారం గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నాటిన చెట్ల చుట్టూ ఆయా గ్రామాల సర్పంచులు ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలని ఉపాధిహామీ ఏపీఎం అరుణ కోరగా గ్రామపంచాయతీలో డబ్బులు లేక కొట్టుమిట్టాడుతున్నామని, ట్రీ గార్డులకు డబ్బులు ఎక్కడి నుండి తెచ్చేదని కోళ్లమద్ది సర్పంచ్ అధికారులను ప్రశ్నించారు. పంచాయతీలో నిధులు లేక ఇబ్బందులు పడుతుంటే ట్రీ గార్డులకు ముందుగా పంచాయతీ నుంచి చెల్లించి




తదుపరి తీసుకోమని చెప్పడం సరికాదన్నారు. ముందు డబ్బులు చెల్లించాలని కోరారు. మహిళా సంఘాల ద్వారా పొందిన పాడి గేదెలకు ఇన్సూరెన్స్ కల్పిస్తే మృతిచెందిన పాడి గేదెలకు ఇప్పటివరకు ఇన్సూరెన్స్ అందలేదని ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నీళ్ల రోడ్డుపాలవుతున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అకాల వర్షాలు కురుస్తున్నందున వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఎంపిటిసి బాలమణి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు కావల్సిన కొనుగోలు కేంద్రాలను త్వరలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. సిడిపి నిధుల ద్వారా కుల సంఘాల భవనాలకు 62 లక్షల నిధులు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఏఈ సాయి తెలిపారు. అకస్మాత్తుగా గుండెపోటు సంభవిస్తే తీసుకోవాల్సిన సిపిఆర్ విధానంపై వైద్యాధికారి విజయ్ కుమార్ అధికారులకు నాయకులకు సమావేశం వేదికగా అవగాహన కల్పించారు. గుండెపోటు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై ప్రయోగపూర్వకంగా విశదీకరించారు. ఎంపీపీ వంగ కరుణ మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నష్టపోయిన రైతుల విషయమై మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా చూస్తానని అన్నారు. ఉత్తమ పంచాయతీ అవార్డు గ్రహీత స్థానిక సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులును మండల పరిషత్ కార్యాలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, కొత్తపల్లి సింగిల్విండో అధ్యక్షులు భూపతి సురేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు , వైస్ ఎంపీపీ లత, ఎంపిడివో శ్రీనివాస్, ఆర్అండ్‌బి ఏఈ నరేందర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హరిప్రియ, ఎపిఎం సుదర్శన్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

*గంభీరావుపేట, ప్రభాతార్త :*

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ప్రతియేటా మాదిరిగానే నేటి నుండి తొమ్మిదిరోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు ఆలయం రంగురంగులతో రూపుదిద్దుకుంది. ఆదివారం నుండి మొదలుకొని తొమ్మిదిరోజుల పాటు ఆలయంలో జరిగే ఉత్సవాలలో మొదటిరోజు మంగళ ధ్వని సుప్రభాత ధ్వజారోహణ పల్లకీసేవ, విష్ణు సహస్రనామ పారాయణం జరగనున్నాయి. రెండవరోజు అశ్వవాహనంపై స్వామివారి ఎదుర్కోలు అనంతరం స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. మూడు నాలుగు ఐదవ రోజు స్వామివారిని శేష వాహన సేవ గజవాహన సేవ, హనుమత్ వాహన సేవపై స్వామివారిని ఊరేగించనున్నారు. 8వ రోజు శుక్రవారం స్వామివారిని గరుడ వాహనంపై పురవీధుల గుండా ఊరేగించనున్నారు. తొమ్మిదవ రోజు తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా జరగనుంది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో జాతర సందడి నెలకొంది. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగపురి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలకు తరలిరానున్నారు.




## మున్సిపల్ సాధారణ సమావేశం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో శనివారం సాధారణ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాటాడుతూ పట్టణా అభివృద్ధికి, నీటి సమస్యల వంటి అంశాలను తీర్మాణం చేయడం జరిగిందన్నారు. ఎడకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పవర్ బోర్ల రిపెర్లు, ప్లెషింగ్, అవసరం అయిన చోట కొత్త మోటర్లు బిగించడం కొరుకు 5లక్షల రుపాయలు జనరల్ నిధులను కేటాయించడం జరిగిందన్నారు. అభివృద్ధిలో భాగంగా ప్రధాన రహదారుల చౌరస్తాల అభివృద్ధికి నిధులు మంజూరు కోసం ప్రభుత్వనికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించడం జరిగిందన్నారు. పారిశుద్య నిర్వహణలో బాగంగా కార్మికులకు అందించుటకు రక్షణ పరికరాల కొనుగోలు నిధులు కేటాయించుకుంటు పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పలు అంశాలపై పాలకవర్గ సభ్యులతో చర్చించుకొని అమోదించుటకు కౌన్సిల్ తీర్మాణం చేయడం జరిగిందన్నారు. సాధారణ సమావేశంలో 10 అంశాలను ప్రవేశపెట్టగా పాలకవర్గా సభ్యులతో చర్చించి 9 అంశాలను సాదారణ సమావేశంలో అమోదించుకొవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వికాస్ డిగ్రీ పిజి కళాశాల అన్యువల్ డే సెలబ్రేషన్స్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



పట్టణంలోని వికాస్ డిగ్రీ ,పిజి కళాశాల అన్యువల్ డే సెలబ్రేషన్స్ కళాశాల ప్రిన్సిపల్ దిడ్డి శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రోపెసర్ మల్లేశం హజర్యయరు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతోనే చదివి ఉన్నత శికరాలను చేరుకోవాలని అన్నారు. విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనది అని అన్నారు. గత సంవత్సరం డిగ్రీ పూర్తి చేసి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మోడల్ అందజేశారు. విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ జగన్, అద్యాపక బృందం పాల్గొన్నారు.

## బాధితునికి ఆర్థిక సాయం

*కోనరావుపేట, ప్రభాతవార్త*



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన నేరే నవీన్‌కు ఆర్థిక సాయం చేసినట్లు కాంగ్రెస్ మండల నాయకుడు నాగండ్ల భూమేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లా డుతూ నవీన్ ఇటీవల బైక్ యాక్సిడెంట్‌లో కాలు కోల్పోయి, మంచానికే పరిమితమయ్యాడని అన్నారు. తన వంతు సాయంగా నవీన్‌కు రూ.5 వేల 500లు నగదును అందజేయడం జరిగిందన్నారు. నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాలుగా అదుకుంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట నాయకులు దర్ర రవి, హాజింపాషా, అనుముల అంజి, ఇద్దగిరి నరేశ్, మాల్యాల ప్రవీణ్, కొత్తకొండ మధు, చేకూట మధు, ఇద్దగిరి మహేష్, కమ్మరి రాజశేఖర్, కోటేశ్‌లు ఉన్నారు.

# వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి హేమంత్ కుమార్

- ఓదెల మల్లన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన జిల్లా జడ్జీ హేమంత్ కుమార్





**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామిని పెద్దపల్లి జిల్లా జడ్జీ హేమంత్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జడ్జీకి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఆలయ అధికారులు శాలువాతో సన్మానించి స్వామివారిని చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి హేమంత్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జీ హేమంత్ కుమార్ తో పాటు మంథని కోర్టు సివిల్ సీనియర్ జడ్జీ భారతి, సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జీ జిఎస్ఎల్ ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ.... పెద్దపల్లి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఓదెల మండలంలోని వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతులకు చట్టాలపై అవగాహన ఉండాలని రైతులు పడుతున్న అనేక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ న్యాయ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, రైతులు అనేక రకాల నకిలీ విత్తనాలు నకిలీ మందుల ద్వారా అనేక రకాలుగా నష్టపోయి ఇబ్బందులకు గురవుతున్నారని, వాటి అన్నింటిని సేదించడం కోసమే ఈ వ్యవసాయ సలహా కేంద్రమని వారన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ప్యానల్ లీగల్ వాలంటరీ తెలపాలని రైతు వేదికలో ఉదయం 9 గంటల నుండి 11 గంటలకు వరకు ఉంటాడన్నారు. మీకు నష్టం జరుగుతుందో వారికి సలహా ఇవ్వడం కాకుండా తప్పకుండా రైతులకు చట్టం ద్వారా న్యాయం జరుగుతుందన్నారు. అలాగే మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ... ఇక్కడికి వచ్చిన జిల్లా జడ్జీతో పాటు ఇతర న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపి మా దగ్గర సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని దాని కోసం మేము స్థలం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కోర్టు ఏర్పాటు చేయడంతో ప్రజలకు అందుబాటులో ఉంటుందని సబ్ కోర్టుకు ఏర్పాటు చేయాలని కోరారు. దానికి జిల్లా జడ్జీ హేమంత్ కుమార్ స్పందిస్తూ ఓదెలలో సబ్ కోర్టు అయ్యే విధంగా సహకరిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ ఆదిరెడ్డి, తహశీల్దార్ రమేష్, ఎంపిపి కునారపు రేణుకాదేవి, ఏవో నాగార్జున, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, ఏఎంసి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, ఏఈవో లు సంధ్య, మౌనిక, స్వప్న, సదానందం, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# వైష్ణవికి ఎల్వోసి అందజేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్



**బుగ్గారం,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం సిరికొండ గ్రామానికి చెందిన అప్పసి మల్లేష్ కుమార్తె అప్పసి వైష్ణవి ఎముకల సంబంధిత వ్యాధితో బాధపడుతూ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలవగా,మంత్రి వెంటనే స్పందించి,నిమ్స్ ఆసుపత్రి నుండి మంజూరు అయిన రూ.1.25 లక్షల విలువ గల ఎల్వోసిని కరీంనగర్ కార్యాలయంలో లబ్దిదారురాలికి అందించడం జరిగింది.

# నగర అభివృద్ధే ధ్యేయంగా పాలకవర్గం పని చేస్తుంది

- విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం
- నగర మేయర్ సునీల్‌రావు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కరీంనగర్ నగరాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా మా పాలకవర్గం పని చేస్తుందని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. శనివారం కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో నగరపాలక సంస్థ సాధరణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మేయర్ యాదగిరి సునీల్‌రావు సభా అధ్యక్షతన కమీషనర్ సేవా ఇస్లావత్ సమక్షంలో 3 ఎజెండా అంశాలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రశ్నోత్తర సమయంఓల పాలకవర్గ సభ్యులు డివిజన్‌ల వారిగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభా దృష్టికి తెచ్చారు. పలు డివిజన్‌లలో తలెత్తుతున్న పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీది దీపాల నిర్వహణ, మౌలిక వసతుల కల్పనలో భాగంగా నగరపాలక సంస్థ ద్వారా డివిజన్‌లలో చేపట్టే రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, స్మార్ట్ రోడ్డు అభివృద్ధి పనులు తదితర అంశాలపై సుధీర్ఘంగా సభలో చర్చించారు. అంతేకాకుండా నగరంలో కుక్కలు, పందుల సమస్యలతో ప్రజలు ఎదుర్కుంటున్న ఇబ్బందులను మరోసారి సభ దృష్టికి తెచ్చారు. సమస్యల పరిఫష్కారం, అభివృద్ధి పనుల వేగవంతంపై సభా అధ్యక్షులు మేయర్ యాదగిరి సునీల్‌రావు, నగర పాలక సంస్థ పలు విభాగాల అధికారులకు అందించే సమాచారం, ఫోన్ కాల్స్‌కు స్పందించి సమస్యలను మల్లి కౌన్సిల్ సమావేశంలో పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో సాధరణ సర్వ సభ్య సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్ సహకారంతో కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. స్మార్ట్ సిటీ నిధులు, నగరపాలక సంస్థ వివిధ గ్రాంట్ల నిధులతో నగర వ్యాప్తంగా అన్ని డివిజన్‌లలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రతి అభివృద్ధి పనిని రెండు మాసాల్లో పూర్తి చేసేలా నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు తీస్కుంటుందని తెలిపారు. ప్రత్యేకంగా విలీన గ్రామాల డివిజన్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. శివారు ప్రాంతాలను విలీన గ్రామాల డివిజ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, ప్రజల సమస్యలన్ని పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే వివిధ గ్రాంట్ల నిధులతో విలీన గ్రామాల డివిజన్లలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నప్పటికీ సంబంధిత డివిజన్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు మరో రూ.147కోట్ల నిధులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించామని తెలిపారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కావడంతోనే విలీన గ్రామల డివిజన్లలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని స్పష్టం చేశారు. అంతేకాకుండా మరో రూ.120కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు టెండర్ ప్రక్రియ చేపట్టామని, త్వరలోనే డివిజన్ల వారిగా పనులు ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రధానంగా మంచి నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు గత రెండున్నర సంవత్సరాలుగా ప్రతిరోజు నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వేసవికాలంలో కూడ నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా సమ్మర్ ఆక్షన్ ప్లాన్ పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. పాలకవర్గ సభ్యులు మంచి నీటి సరఫరాలో సభ దృష్టికి తెచ్చిన చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించి ప్రజలకు సమయం ప్రకారం మంచి నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. విలీన గ్రామాల డివిజన్లకు కూడ త్వరలోనే నగరపాలక సంస్థ ద్వారా పూర్తి స్థాయిలో మంచి నీరు సరఫరాల చేసేలా చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. గతంలోనే మంచి నీటి సరఫరా పైపు లైన్ పనులకు రూ.5కోట్ల70లక్షలు కేటాయించి పనులు చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 50 శాతం పైపులైన్ పనులు పూర్తై, ఇప్పటికే రేకుర్తి, సీతారాంపూర్, ఆరెపల్లి ప్రాంతాల్లో కొన్ని కాలనీలకు మంచి నీరు కూడా సరఫరా అవుతున్నట్లు తెలిపారు. త్వరలోనే పైపులైన్ పనులు పూర్తి చేసి, తీగలగుట్టపల్లి, సదాశివ్ పల్లి, అలుగునూరు, వల్లంపహాడు పరిధిలోని డివిజన్లకు కూడా మంచి నీరు అందిస్తామన్నారని, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సంబంధిత పనుల్లో గ్యాబ్స్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. పాలకవర్గ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో కొన్ని సమస్యలు సభ దృష్టికి తెచ్చారని, ఆ సమస్యలను త్వరలోనే పరిష్కరించి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామన్నారు. నగరంలో కుక్కలు, పందులు, కోతుల సమస్య విషయంలో ప్రజలు ఎలాంటి ఆంధోళన చెందవద్దన్నారు. నగర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేయడంతోపాటు వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందన్నారు. పందుల సమస్యపై యజమానులకు నోటీసులు జారీ చేసి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పురపాలక శాఖ ద్వారా మంత్రి కేటీఆర్ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండ పాటిస్తూ కుక్కలు, పందులు, కోతుల సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. ఈ సర్వ సభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.





## జెఈఈ(మైన్స్) 2023 ఫలితాలలో

# ట్రినిటి విద్యార్థుల అద్భుత ప్రతిభ




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన జెఈఈ(మైన్స్) ఫలితాలలో ట్రినిటి విద్యార్థులు అత్యధిక పర్సెంటైల్‌తో జాతీయ స్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించారని, ఫలితాలలో అన్ని క్యాటగిరీలలో విద్యార్థులు జాతీయ స్థాయిలో సాధించిన ర్యాంకులు ఏ.శ్రావణ్ 627 ర్యాంకు, బి.భానుప్రకాష్ 676 ర్యాంకు, ఎన్.సుహస్‌రెడ్డి 1225 ర్యాంకు, ఏ.అనిల్ 1524 ర్యాంకు, పి.అభినయ 1686, ఎం.రాజారెడ్డి 1837 ర్యాంకు స్కూల్ లెవల్ ఫౌండేషన్‌తోపాటు, ఇంటర్‌లో ఐఐటీ కోచింగ్ వలన సాధించారని, జేఈఈ మైన్స్‌లో సక్సెస్ రెట్ 71% సాధించి అడ్వాన్స్‌కు అర్హత సాధించామని, 231 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని, అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో, ఉత్తమ విద్యా విధానంతో విద్యార్థులు ఉన్నతమైన ర్యాంకులు సాధించడం సాధ్యమైందని కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలియజేశారు. ఉన్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్ సత్కరించారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి 11:30 గంటల వరకు ట్రినిటి కళాశాలలో ఎస్ఎస్‌సీ పూర్తి చేసిన విద్యార్థులకు స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నామని, ఈ టెస్ట్‌లో మంచి మార్కులు(ర్యాంకు) సాధించిన విద్యార్థులకు(ఇంటర్‌తోపాటు ఐఐటీ/నీట్) అడ్మిషన్ టెస్ట్‌లో వారు చూపిన ప్రతిభ ఆధారంగా పూర్తిగా ఫీజు మాఫీ చేయడంగాని, ఫీజులో రాయితీ ఇవ్వడం గాని జరుగుతుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఎస్ఎస్‌సీ పూర్తి చేసిన విద్యార్థులు వినియోగించుకోవాలని తెలియజేశారు. జెఈఈ(అడ్వాన్స్)కు అర్హత సాధించిన కళాశాల, ఇతర కళాశాలల విద్యార్థులందరికీ ఉచితంగా నెల రోజులు కోటింగ్ ట్రినిటి ప్రైమ్ క్యాంపస్‌లో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో ఇప్పించడం జరుగుతుందని చైర్మన్ తెలియజేసారు.

# గుండెపోటు వస్తే సిపిఆర్ ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఓదెల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సాహెబాజ్‌ఖాన్ అంగన్‌వాడీ టీచర్లకు సిపిఆర్ కృత్రిమ శ్వాసతో గుండెపోటుతో నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తరచుగా ఇటీవల గుండెపోటుతో చాలా మంది మరణించడం చూస్తున్నామని, మన ముందు ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఎమర్జెన్సీ సమయంలో సిపిఆర్ చేసి వారి ప్రాణాలను కాపాడవచ్చని దీన్ని ప్రతి ఒక్క వ్యక్తులు చేయవచ్చని, గుండెపోటు వచ్చిన వ్యక్తిని చూసి ఎటు కంగారు పడనవసరం లేదని వెంటనే ఛాతిపై బలంగా ప్రెస్ చేస్తే మనిషిని బ్రతికించవచ్చని వారన్నారు. సిపిఆర్ చేసే విధానాన్ని తప్పక అందరూ జాగ్రత్తగా చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకా దేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, సిహెచ్ రవీంద్ర కుమార్, సూపర్‌వైజర్లు , అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# కాలం చెల్లిన బ్యాటరీ సైకిళ్లు.. దివ్యాంగులకు తప్పని తిప్పలు

- నడువని బ్యాటరీ సైకిళ్లు - అవస్థలు పడుతున్న దివ్యాంగ దంపతులు
- అదుకోవాలని వేడుకోలు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం పలుప్రయోజనాలు ప్రవేశపెడుతున్నా, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యానికి నీరుగారిపోతుంది. దివ్యాంగులు నిత్య జీవన విధానంలో ఇప్పందులు తలెత్తకుండా ప్రభుత్వం ఉచితంగా బ్యాటరీ సైకిళ్ల పంపిణీ చేస్తుంది. అందులో బాగంగా ఇటీవల కోనరావుపేట మండలం పలు గ్రామాల్లో ఉన్న దివ్యాంగులకు ఉచితంగా బ్యాటరీ సైకిళ్లను అందజేశారు. మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన సునుగల రామచంద్రం-సనుగుల సుశీల దంపతులు దివ్యాంగులు. కాగా వారికి ప్రభుత్వం నుంచి రెండు బ్యాటరీ సైకిళ్లను మంజూరు చేసింది. దీంతో మండల పరిషత్ కార్యాలయంలో ఆర్భాటంగా వారికి అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేశారు. కాగా ఆవికాస్త మండల కేంద్రం నుంచి ఇంటికి వచ్చే వరకు పని చేసి, మరుసటి రోజు నుంచి బ్యాటరీలు పని చేయకపోవడంతో, వాటిని కాస్త మూలకు పడేశారు. ఇద్దరు దివ్యాంగులు కావడంతో బయటకు వెళ్లెందుకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. తమ సైకిళ్ల పని చేయడం లేదని రామచంద్రం తెలిసిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేధన వ్యక్తం చేశారు. నాణ్యమైనా బ్యాటరీ కలిగిన సైకిళ్లు అందించాల్సిన అధికారులు వాటిని పట్టించుకోకుండా తమకు అంటగట్టి, నిత్యం ఇబ్బందులు పడేవిధంగా అధికారులు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైనా బ్యాటరీ సైకిళ్లు ఇవ్వాలనీ, లేని పక్షంలో వాటికి మరమ్మతులు చేసి ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని రామచంద్రం దంపతులు కోరుతున్నారు.

# యువత చెడు వ్యసనాలకు ఆటవాటు కావొద్దు



**వీర్నపల్లి, ప్రభాతవార్త:** యువత చెడు అలవాట్లకు గురికావొద్దని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేధికలో శనివారం మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారి నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. హెల్మెట్టు లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు. తల్లితండ్రులు పిల్లలకు సరైన విద్యను అందించేలా చొరవ తీసుకోవాలన్నారు. చెడుదారిలో నడుస్తున్నారని గుర్తిస్తే స్థానికంగా కౌన్సిలింగ్ ఇప్పించాలన్నారు. అంతకూ మానకుంటే ఎస్పీ కార్యాలయానికి తీసుకురావాలని సూచించారు. యువత సరైన మార్గంలో నడిచి మండల ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఛాటలని కోరారు. సర్పంచులు పాటి దినకర్, లక్ష్మిరాజం, ఎంపీటీసీ అరుణ్‌కుమార్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఉపసర్పంచి రవి, సీఐ మొగిలి, ఎస్సై నవత, ఏఎస్సై రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద సమయాలలో ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్ కీలకం

- ఎఆర్ అడిషనల్ డిసిపి రియాజ్ హుల్ హక్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రమాద సమయాలలో ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్ కీలకం ఎఆర్ అడిషనల్ డిసిపి రియాజ్ హుల్ హక్ అన్నారు. రామగుండం కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో గోదావరిఖని సబ్ డివిజన్ సివిల్ పోలీస్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందికి వీక్లి పరేడ్ శనివారం నిర్వహించారు. ఈ పరేడ్‌కు ఎఆర్ అడిషనల్ డిసిపి రియాజ్ హుల్ హక్ హాజరై గౌరవ వందనం స్వీకరించి తరువాతసిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్, సెర్మోనల్ డ్రిల్ సిబ్బంది ప్రదర్శనను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల ఆధ్వర్యంలో ఎఆర్, ట్రాఫిక్, సివిల్, హోంగార్డ్స్ సిబ్బందికి సిపిఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారు. పోలీస్ సిబ్బంది అందరికీ సిపిఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి సుందర్ రావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, ఆర్ఐ మధూకర్, శ్రీధర్, అనిల్, డాక్టర్ తిరుమల, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఆస్మా, మెడికల్ ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు కృష్ణ, పిహెచ్‌సి, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టులకు దళిత బంధు వర్తింపజేయాలి

- దళిత, గిరిజనుల జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ప్రధాన జర్నలిస్ట్ యూనియన్ల విఫలం
- తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేష్ - కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని దళిత జర్నలిస్టులకు ప్రత్యేకంగా వర్తింప చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టిఎన్‌జీవో కార్యాలయంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లాలో దళిత గిరిజన జర్నలిస్టుల సమస్యలపై చరి ్చంచారు. వారి సమస్యలపై పోరాడేందుకు భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ పత్రికలు, టివి ఛానల్‌లో చిన్న, మధ్య తరహా పత్రికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గంలో సుమారు 50 నుంచి వంద మంది వరకు దళిత జర్నలిస్టులు పని చేస్తున్నారని తెలిపారు. వారంతా ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పత్రికా యాజమాన్యాల ఒత్తిడి భరించలేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో దళిత గిరిజన జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని, ప్రభుత్వ పథకాలను ప్రజల దరికి చేర్చేందుకు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు పని చేస్తున్నారని తెలిపారు. ఈ విధంగా అనేక ఏళ్లుగా పని చేస్తూ ఆర్థిక ఇబ్బందులతో కొట్టు మిట్టాడుతున్న దళిత జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏళ్ల తరబడి గుర్తింపు కలిగిన జర్నలిస్టు యూనియన్లు ఉన్నాయని, ఆ యూనియన్ నాయకులు దళిత గిరిజన జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోని పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రధాన జర్నలిస్టుల యూనియన్ వైఫల్యాల వల్ల రాష్ట్రంలో దళిత, గిరిజనులపై పెరుగుతున్న దాడులు, ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలం అయ్యిందని, దాని మూలంగా తమ అసోసియేషన్ ఏర్పడిందని తెలిపారు. పలు డిమాండ్లపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మే నెల నుంచి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గ నగేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి పానుగంటి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కన్వీనర్ ప్రేమ్ కుమార్, విజయ్, శంకర్, గణేష్, మర్రి రవి కుమార్, శంకర్, గణేష్ తది తరులున్నారు.



## గోదావరిఖనిలో బయట పడ్డ
# మరో ఉద్యోగాల కుంభ కోణం

- 22 మంది 52లక్షలు - కోర్టులోనే ఉద్యోగాల నియామకం అని బురిడి కొట్టిన ఘనుడు
- బాధ్యుని ఇంటి వద్ద బాధితుల బైఠాయింపు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రాంతంలో ఉద్యోగాల పేరుతో మరో కుంభకోణం వెలుగులోకి వచ్చింది. స్థానిక రమేష్‌నగర్‌లో నివాసం ఉండే మంథని వెంకటేష్, ఆయన తల్లి మణమ్మ ఇద్దరు శనివారం మధ్యాహ్నం విద్యానగర్‌లోని బాధ్యుని ఇంటి ముందు బైఠాయింపు చేశారు. గోదావరిఖనిలో సీనియర్ ఐఎన్‌టియుసి నాయకుడు ధర్మపురి, ఆయన కుమారుడు దిలీప్ కోర్టులో ఉద్యోగాలు పెటిస్తామని ఈ ఉద్యోగాల కుంభ కోణం మొదలు పెట్టాడని బాధితులు తెలిపారు. ఉద్యోగాలు రాకపోవడంతో గత రెండు సంవత్సరాల కాలంగా ఆయన ఇంటి చుట్టూ తిరుగుతున్నట్లు వాపోయారు. అనేక సందర్భాలలో వాయిదాలు వేస్తున్నారని, చివరికి ఆయన ఇంటి ముందు కూర్చొని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉద్యోగాల కోసం తనబంధు వర్గం నుంచి డబ్బులు వసూలు చేసి వీరికి ఇచ్చినట్లు తెలిపారు. తన తండ్రి సింగరేణిలో రిటైర్డు అయ్యాడని, ఆ సందర్భంలో వచ్చిన డబ్బు వారికి తాను వాపస్ చెల్లించామని తెలిపారు.

**ధర్మపురి వివరణ...:** ఇది ఇలా ఉండగా, ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐఎన్‌టియుసి నాయకుడు ధర్మపురి ఈ ఆరోపణలపై సుదీర్ఘ వివరణలు ఇచ్చారు. మంథని వెంకటేష్ ఆ 22 మంది నుంచి వసూలు చేసిన డబ్బులు విషయంలో అనేక సార్లు పంచాయతీ జరిగిందని, అందులో వెంకటేష్ ప్రధాన నిందితుడని ధర్మపురి తెలిపారు.


# జిల్లా కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తెం శ్రీనివాస్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అహర్నిషలు పాటు పడుతున్న కలెక్టర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సిరవేణ స్వప్న ముదిరాజ్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కలవేన రాజేశం, మండల అధ్యక్షుడు కారుపాకల రమేష్ ముదిరాజ్, నాయకులు కలవేన మల్లేష్ తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన పలువురు శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు టి. జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన కంటే అరుణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, చిర్ర విజయ్, ఇంద్రాల రాకేష్ తో పాటు పలువురు యువకులు పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అట్లూరి లక్ష్మి కుమార్, చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం, మాజీ జడ్పిటిసి దారం ఆదిరెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మల్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల లక్ష్మణాచారి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, నాయకులు వీరమల్లు, మారుతి, లక్ష్మణ్ సాయి, శనిగరపు తిరుపతి పాల్గొన్నారు.



# సమ్మె బాట పట్టిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు

**ప్రొబేషన్ పూర్తి అయినప్పటికి రెగ్యులర్‌కు మోక్షం లేదు**
**2022కి ప్రొబేషన్ పూర్తి అయినప్పటికి ఏడాది పొడిగించారు**
**నిరవధిక సమ్మెతో గ్రామాల పరిపాలన అస్తవ్యస్తం**
**సమ్మెకు మద్దతు తెలిపిన భారతీయ జనతా పార్టీ**



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో 2018 సంవత్సరంలో ఇచ్చిన ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా పరీక్ష రాసి 2019లో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ఉద్యోగాల్ని పొంది ఎగిరి గంతేసిన కార్యదర్శుల సంతోషం ఎంతో కాలం నిలవలేదు. మూడు సంవత్సరాల పాటు సంతోషంగా ఉన్న వీరి కష్టాలు నాలుగవ సంవత్సరంలో అడుగుపెట్టగానే మెల్ల మెల్లగా మొదలైనాయి. 2019 సంవత్సరంలో నియామకమైనప్పటి నుండి మూడు సంవత్సరాల తర్వాత ప్రొబేషన్ పూర్తి కావల్సి ఉండగా మరో ఏడాది తర్వాత ప్రొబేషన్ పూర్తి అవుతుంది అంటూ ప్రభుత్వం 26 నెంబర్ జీఓతో నిర్లక్ష్యం చేసింది. అయినప్పటికి 2023 ఏప్రిల్ నాటికి నాలుగు సంవత్సరాల ఓపికతో సర్వీస్ పూర్తి చేసినప్పటికి ఉద్యోగ భద్రతకు దిక్కు లేకపోవడంతో చేసేది లేక, దిక్కు తోచని స్థితిలో చిగురుమామిడి మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ ఆవరణంలో శనివారం రోజున సమ్మెకు దిగారు. విధులకు హాజరు కాకుండా నిరవధిక సమ్మెకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె నోటీస్ గురించి ముందస్తుంగా గత 15 రోజుల కిందట వినతి పత్రం ఇచ్చినప్పటికి కూడా ఎటువంటి ఫలితం లేదంటున్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం వెటనే రెగ్యులరైజ్ చేయాలని, నాల్గవ సంవత్సర ప్రొబేషన్ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలని, మరణించిన కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలను చేపట్టాలని, అర్హులైన సీనియర్ పంచాయితీ కార్యదర్శులకు ప్రమోషన్ కల్పించాలని, 317జీఓ వలన నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయంతో బాటు పరస్పర బదిలీలు, స్పౌస్ బదిలీలకు అవకాశం కల్పించాలంటూ ప్రభుత్వాన్ని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సందర్భంగా వీరి సమ్మెకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిమాణిక్యం ఎంపిటీసీ యేలేటి రవీందర్‌రెడ్డి, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు రాంకీ, శ్రీకాంత్, రాజేష్, శ్రావన్, సీనియర్ పంచాయితీ కార్యదర్శులు, కారోబార్లు, పంచాయితీ కార్మికులు, సిబ్బంది, బీజేపీ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొన్ని సంఘాల వైఖరి వల్లనే 11వ వేజ్‌బోర్డు ఒప్పందం జాప్యం



**గోదావరిఖణి, ప్రభాతవార్త.**

రెండు జాతీయ కార్మిక సంఘాల వైఖరి వల్లనే 11వ వేజ్‌బోర్డు ఒప్పందం జాప్యం జరుగుతుందని బిఎంఎస్ నేత, జెబిసిసిఐ మెంబర్ కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆరోపించారు. శనివారం గోదావరిఖని జవహార్ నగర్ శిశు మందిర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్యతో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము మెరుగైన 11వ వేతన ఒప్పందం కోసం కృషి చేస్తున్నా మని, ఒప్పందం జరగకుండా కొన్ని కార్మిక సంఘాలు మోకాలడు పెడుతున్నాయని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులు రెగ్యూలరైజ్ కోసం కృషి చేస్తున్నామని, అప్పటి వరకు హైపవర్ వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంట్రాక్టు కార్మికులతో పాటు కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించాలని అన్నారు. ఇప్పటికైనా వేజ్‌బోర్డు సంఘాలు కార్మికుల సంక్షేమం కోసం ఒప్పందం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రక్షణ చర్యలపై మే 22న దన్‌బాద్ డిజిఎంఎస్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ సింగరేణి ఆర్థిక స్థితిగతులపై యాజమాన్యం కార్మికులను తప్పుదోవ పట్టిస్తుందని, ఈ విషయంపై ప్రభుత్వ సూచనల మేరకే డైరెక్టర్ పా ప్రకటన చేయడంలో అంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. సింగరేణి అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. సమావేశంలో నాయకులు మండ రమాకాంత్, పులి రాజయ్య, ఆకుల హరీన్, భూమయ్య తదితరులున్నారు.

## మానవతాధృక్పథాన్ని చాటిన తహసీల్దార్ టి.మాధవి



**ప్రభాతవార్త, ఇల్లందకుంటః**

ప్రజల వద్దకే తన సిబ్బందితో వెళ్లి తమ సేవలను అందించి మానవతాధృక్పథాన్ని చాటిన ఇల్లందకుంట మండల తహసీల్దార్ జాయింట్ సబ్ రిజిష్టర్ టి.మాధవిని పలువురు అభినందించారు. వివరాల్లోకి వెళ్తే ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామానికి చెందిన అగ్గి చంద్రమౌళి సుమారు 6 సంవత్సరాల క్రితం తాడిచెట్టు పైనుండి కిందపడి లేవలేని స్థితిలో మంచానికి పరిమితమై ఉన్నారని తెలుసుకొని చలించి అతని పేరు మీద ఉన్న వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 376/డి/ఎ, 386/డి/ఎ, 386/సి/ఎ లో గల 1-30 గుంటల భూమిని అతని కుమార్తె పైడిమల్ల కావ్యశ్రీ కి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తన సిబ్బందితో వెళ్లి శనివారం పూర్తి చేసి అనంతరం వారికి రిజిస్ట్రేషన్ పత్రాలను, పట్టాదార్ పాస్ పుస్తకాలను అందించారు. ఈ విషయం తెలిసిన పలువురు తహసీల్దార్ టి.మాధవిని, రెవెన్యూ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గిరిధవర్ రవి, ధరణి ఆపరేటర్ దంసాని దేవేందర్, గ్రామ వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు తెలిపిన

### ఎమ్మార్పిఎస్ గొల్లపల్లి మండల కమిటీ




**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామాల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని చేస్తున్న సమ్మెకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ తరపున మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఇంచార్జి తడగొండ విజయ్‌కుమార్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రొబషనరీ పీరియడ్‌లో ఉద్యోగాలు చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి తదితర కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలను మునుపెన్నడు లేనివిధంగా పరిశుభ్రంగా తయారుచేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని వెట్టి చాకిరి చేపించుకుంటుందని ఎమ్మార్పిఎస్ తరుపున డిమాండ్ చేశారు.

## పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె




**వీణవంక, ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రొబేషనరీ కాలం పూర్తి చేసుకున్న రెగ్యులర్ చేయక పోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శనివారం వీణవంక మండల కార్యదర్శులు మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షకు దిగారు. ఈ దీక్షలో సంపత్, అంజిరెడ్డి, వీర ప్రతాప్, హరీష్, మహేందర్ రెడ్డి, కృపారాణి, శ్రీకాంత్, అనిత, మౌనిక, అజయ్, రాములు, రావుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**- జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించాలని జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి సూచించారు. జూలపల్లి మండలంలోని జూలపల్లి, కుమ్మరికుంట, వెంకట్రావుపల్లి, వడ్కపూర్, బాలరాజ్ పల్లి, కీచులటపల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేపట్టిన విధంగా రైతుల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని, రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్లు కొంజర్ల వెంకటయ్య, పుల్లూరి వేణుగోపాల్ రావు, వైస్ ఎంపిపి మొగురం రమేష్, సర్పంచ్‌లు దారబోయిన నర్సింగ్ యాదవ్, మెచివేని సంతోష్ రావు, రేచవేని రాధ శ్రీనివాస్, మహంకాళి తిరుపతి, కుంటూరి రాజయ్య, కొత్త శకుంతల రవి, కంకణాల భారతి జ్యోతిబసు, ఎంపిటిసి కత్తెర్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చాతళ్ల కాంతయ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, కెడిసిసి వైస్ చైర్మన్ కంది మల్లారెడ్డి, తోట ముత్తు లింగం తదితరులున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్ధతు



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు మద్ధతు పలికారు. పెద్దపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారికి సంఘీభావం తెలుపుతూ, సమ్మెలో పాల్గొని మద్ధతును ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూనియర్ ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని, ఓపిఎస్‌లను వెంటనే జెపిఎస్‌లుగా కన్వర్ట్ చేసి, వెంటనే రెగ్యూలర్ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన అండగా నిలబడతామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు భూషణవేని సురేష్ గౌడ్, నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తాండూరి శ్రీమాన్, నెత్తెట్ల కుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, శీలారపు సత్యం, రవీందర్, దొడ్డుపల్లి జగదీష్, గంగుల వెంకటేష్, బొంకూరి అవినాష్, బండారు సునీల్ గౌడ్, తూముల మహేష్, కాజా, క్రిష్ణయ్య తదితరులున్నారు.

# నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన పరిహారాన్ని అందించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ డిమాండ్ చేశారు. గుంటూరుపల్లిలోని ఐకెపి సెంటర్ వద్ద రైతులు ధాన్యాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయకపోవడంతో రైతులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, గడిచిన వారం రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా, సరైన వసతులు కల్పించకపోవడంతో వడ్లు పూర్తిగా తడిసి రైతులు నష్టపోయారని, తక్షణమే ప్రభుత్వం స్పందించిన నష్టపోయిన రైతులకుప్రతీ ఎకరాకు 20వేల రూపాయల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్



చేశారు. ఆయన వెంట నాయకులు బూర్ల శ్రీనివాస్, శంకర్ రాజ్ తదితరులున్నారు

## కాంప్ టూ కార్పొరేట్ కనెక్ట్‌పై ట్రినిటీలో రెండు రోజుల వర్క్‌షాప్

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి సహకారంతో క్యాంపస్ టూ కార్పొరేట్ కనెక్ట్‌పై రెండు రోజుల వర్క్‌షాప్‌ను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టాస్క్ రిసోర్స్ పర్సన్ ఎం.ప్రవీణ విద్యార్థులకు క్యాంపస్ టూ కార్పొరేట్ కనెక్ట్ అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్ మాట్లాడుతూ తమ కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మార్గదర్శకంలో కళాశాలలో చదువుతున్న ప్రతీ ఒక్క విద్యార్థి ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా వారిలో క్యాంపస్ టూ కార్పొరేట్ కనెక్ట్ అనే అంశంపై క్షుణ్ణంగా నేర్చుకున్నట్లయిత ఉద్యోగం కోసం వెళ్లిన ఆయా కంపెనీలలో మొదటి రౌండులో భాగంగా రిటర్న్ టెస్ట్ ఆఫ్ టూ ద రీజనింగ్ అనే అంశాలపై పరీక్ష నిర్వహించి మార్కులు సాధించిన వారు తదుపరి రౌండ్లలో అర్హత పొందుతారని, విద్యార్థులు ఉద్యోగాలు పొందిన తరువాత ఆయా కంపెనీలలో ఏ విధంగా వ్యవహరించాలి, ఏ విధంగా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలనే అంశాలపై తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని, దాని కోసం ఈ కార్యక్రమం దోహద పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏవో సురేష్ రెడ్డి, రాజిరెడ్డి, టాస్క్ కో ఆర్డినేటర్స్ డాక్టర్ కౌసల్య, కృష్ణయ్య, స్వామి, మధుశేఖర్, విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్, డాక్టర్ ఆరిఫ్, ప్రభాకర్ తదితరులున్నారు.

## గంధం ఊరేగింపు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సప్తగిరి కాలనీలోని తాజోద్దీన్ బాబా మందిరం వ్యవస్థాపకులు, ట్రస్ట్ చైర్మన్ రెడ్డి బాబా ఆధ్వర్యంలో మూడు రోజుల ఉరుసులో భాగంగా నాగపూర్ తాజోద్దీన్ బాబా కాబుల్ కాందార్‌తో జరుగబోయే ఉరుసు సందర్భంగా గోదావరిఖనిలో గంధం ఊరేగింపును శనివారం నిర్వఇంచారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొనగా, ఆయన చేతుల మీదుగా గంధం ఊరేగింపు చేపట్టారు. తిరిగి మందిరం చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## ఉద్యోగంలో పదవీ విరమణ సహజం

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఉద్యోగంలో పదవీ విరమణ సహజమని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. ఆర్జీ 2 ఏరియాలో పర్చేస్ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించి వై.దత్తాత్రేయ రావు పదవీ విరమణ కార్యక్రమం శనివారం జరిగింది. జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వై.దత్తాత్రేయ రావు దత్తాత్రేయ దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ దత్తాత్రేయ రావు వివిధ హోదాల్లో 34 సంవత్సరాలు సింగరేణి సంస్థకు సేవలు అందించారని, పదవీ విరమణ అనంతరం శేష జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాల నడుమ గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, అధికారుల సంఘం తరుపున రాంరెడ్డి, పర్సనల్ మెనేజర్ అనిల్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఎస్ఇ పర్చేజ్, చంద్రరాజు, ఎస్టేట్స్ అధికారి జె.సునీత, సురేష్ బాబు, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మిభాయి, సీనియర్ పర్సనల్ అధికారులు మండల శ్రీనివాస్, వేణుగోపాల్, వంశీధర్, జిఎం ఆఫీస్ సిబ్బంది తదితరులున్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్మిక రత్న అవార్డు గ్రహీత బిఆర్ఎస్ నాయకుడు, పెద్దపల్లి మల్లిపుల్ మజ్దూర్ సంఘం కాంట్రాక్టు కార్మిక నాయకులు ఇజ్జగిరి భూమయ్యకు అవార్డు వచ్చిన సందర్భంగా ఎన్టీపీసీ ఏరియాలో ఆయనకు పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. కాల్వల మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులు మహేష్, మహాదేవుని శేఖర్, శంకర్, గట్టయ్య, రాజయ్య, ఎండి.ఘనీ, శ్రీనివాస్, సత్తయ్య తదితరులున్నారు.

## కార్పొరేటర్‌కు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, 36వ డివిజన్ కార్పొరేటర్ బొంతల రాజేష్‌ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు, పలువురు కార్పొరేటర్లు ఉన్నారు.

## దరియాపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని దరియాపూర్ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. అంటరానితనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా దళితులను అంట రానివారిగా చూసినా, ఆలయాల్లోనికి రానివ్వకున్నా, రెండు గ్లాసుల విధానాన్ని పాటించిన చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీధర్, ముత్తారం ఎస్ఐ బేతి రాములు, జూనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ గ్రామస్తులున్నారు.




## సైబర్ క్రైం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలో శనివారం జవహర్ నవోదయ పరీక్ష రాసిన విద్యార్థులకు ఎస్సై వెంకటేశ్వర్ సైబర్‌క్రైం పై అవగాహన కల్పించారు. స్థానిక జడ్పీ బాలుర హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు వారి తల్లిదండ్రులు స్మార్ట్‌ఫోన్ ఇచ్చినపుడు తగు జాగ్రత్తలు సూచించాలన్నారు. అనవసరంగా తెలియని వ్యక్తులో చాటింగ్‌లు చేయవద్దని వారికి ఫోటోలు ఇతర ఐడీ ప్రూఫ్‌లు పంపించవద్దన్నారు. ఫోన్‌పే, గూగుల్‌పే లాంటి అకౌంట్ నంబర్లతో ఉన్న ఫోన్‌ను పిల్లలు ఉపయోగించటంతో వాటిలో వచ్చే యాప్‌లను తెలియక క్లిక్ చేయటంతో డబ్బులు పోయే ప్రమాదం ఉందన్నారు. వేసవికాలంలో పిల్లలు ఇంట్లోనే ఉంటారు కాబట్టి వారితో స్నేహపూర్వక వాతావర్ణంలో ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి దుర్గాదాస్, కానిస్టేబుళ్లు సురేందర్, మహేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నూర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీ దిశగా అభివృద్ధి చేస్తాం

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

రామగిరి - ప్రభాతవార్త



అభివృద్ధిలో అందరికి దిక్సూచీగా ఉన్న పన్నూర్ గ్రామపంచాయితీని మున్సిపాలిటీగా మార్చే విధంగా తాము అన్నివిధాలుగా కృషిచేస్తామని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం రామగిరి మండలం పన్నూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేవిధంగా తనవంతుగా కృషిచేస్తానని అదేవిధంగా పన్నూర్ గ్రామంలో మంథని మున్సిపాలిటీకన్న గొప్పగా ఏర్పడుతుందన్నారు. గతంలో పన్నూర్ గ్రామం చుట్టపక్కల భూములు తీసుకున్నసింగరేణి ఒక్క శాతం కూడ అభివృద్ధి చేయలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి సంస్థ ప్రజలకు దగ్గరగా ఉంటూ ఏవిధంగా అభివృద్ధి చేయాలో చూపించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. గతంలో మాదిరిగా సింగరేణి నిధులు ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా ఇక్కడే అభివృద్ధి పనులకు కేటాయించటం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ సహకారంతో పన్నూర్ గ్రామంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు పూర్తి చేయటం జరుగుందన్నారు. డిఎంఎఫ్‌టి, గ్రామపంచాయతీ నిధులతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు, స్మశానవాటిక, సెంట్రల్ లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటు తో పాటు పలు అభివృద్ధి పనులకు జడ్పీ చైర్మన్ శంకుస్థాపన చేయగా ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి జడ్పీ చైర్మన్ నివాళులు

రామగిరి - ప్రభాతవార్త

మండలంలోని పన్నూర్ గ్రామపంచాయితీకి చెందిన ఎడుమేకల శైలజ శనివారం ఆనారోగ్యంతో మృతిచెందగా జడ్పీచైర్మన్ పుట్ట మధు పార్థివదేహానికి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారయణగౌడ్, రవిందర్ తదితరులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఎలిగేడు,ప్రభాతవార్త : జూలపల్లి మండలంలోని జూలపల్లి, కుమ్మరికుంట, వెంకట్రావ్‌పల్లి, వడ్కాపూర్, బాలరాజ్‌పల్లి, కీచులటపల్లి , పెద్దాపూర్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల రెడ్డి తో కలిసి ప్రారంభించిన జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్. ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత, రైతాంగానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, రైతులు ఆర్థికంగా ఎదిగేలా చేస్తున్నారు అని అన్నారు. అందులో ముఖ్యంగా రైతుబంధు పథకం ద్వారా, రైతులకు పంట పెట్టుబడి సహాయం కింద రెండు పంటలకు కలిపి పదివేల రూపాయలు అందిస్తున్నారు అని అన్నారు. అలాగే రైతులకు వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతు బీమా పథకం ద్వారా అనుకోని పరిస్థితులలో రైతు మరణిస్తే వారంలో ఐదు లక్షల రూపాయల భీమా సొమ్ము బాధిత కుటుంబానికి చేరు విధంగా ఏర్పాటు చేశారని అని అన్నారు. ఎండకాలం పండే వడ్ల ద్వారా వచ్చే బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయక పోయినా కూడా కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని, రైతు కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి ధాన్యపు గింజ కూడా మన ప్రభుత్వం కొనుగోలు చేయాలని నిర్ణయించారని అని అన్నారు. ఈ అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన రైతులు ఎవరు ఆందోళన పడవద్దని, స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదికలు ప్రభుత్వానికి



పంపిస్తారని, ప్రభుత్వం ద్వారా నష్టపరిహారాన్ని రైతులకు అందేలా చూస్తామని అన్నారు. రైతులకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్ కి రైతులము ఎంతో రుణపడి ఉంటాము అని, రైతులు కేసీఆర్ వెంట ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్‌లు కొంజర్ల వెంకటయ్య, పుల్లూరి వేణుగోపాల్ రావు, వైస్ ఎంపీపీ మొగురం రమేష్, సర్పంచులు దారబోయిన నర్సింగ్‌యాదవ్, మేచినేని సంతోష్ రావు, రెచనేని రాధ శ్రీనివాస్, మహంకాళి తిరుపతి, కుంటూరి రాజయ్య, కొత్త శకుంతల రవి, కంకణాల భారతి జ్యోతిబసు, ఎంపీటీసీ కత్తెర్ల శ్రీనివాస్, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాతళ్ళ కాంతయ్య, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, కేడిసిసి వైస్ చైర్మన్ కంది మల్లారెడ్డి, తోట ముత్తులింగం, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## రెండో రోజు చేరుకున్న జూనియర్ కార్యదర్శుల సమ్మె



ఎలిగేడు,ప్రభాతవార్త : కార్యదర్శుల సమ్మె నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలం పూర్తి అయినా రెగ్యులర్ కాకపోవడంతో తమను రెగ్యులర్ చేయాలంటూ ఎలిగేడు మండల జూనియర్, ఆవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె 2వ రోజున ఎలిగేడు సర్పంచ్ బూర్ల సింధుజ, లాలపల్లి గ్రామ సర్పంచిసంగిరెడ్డి ఎల్లవ్వ, రాజేశ్వరరెడ్డిలు, ఎలిగేడు ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులు కోరుకంటి వెంకటేశ్వరరావు, అన్ని గ్రామాల ఉపసర్పంచ్ సభ్యు శ్రీధర్, పెద్ది కుమార్, మారం అనిల్‌రెడ్డి, వంగ అజయ్, బొడిగే అనిల్, సిద్ది తిరుపతిలు, సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా జెపిఎస్ లను రెగ్యులర్ చేయాలని, ఓపిఎస్ వ్యవస్థను వెంటనే రద్దుచేసి వారిని కూడా రెగ్యులర్ చేయాలని, పనిచేసిన కాలాన్ని సర్వేస్ కాలంగా పరిగణించాలని వారు పంచాయతీ కార్యదర్శుల తర్పున ప్రభుత్వాన్ని కోరడం జరిగిది. మండల జూనియర్/ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు సౌమ్య, ఆసియా, సునీత, శిరీష, అభిజిత్, మహేందర్‌రెడ్డి, వినోద్, వేణు, సదానందంలు సమ్మెలో పాల్గొన్నారు.

## మసీద్ అభివృద్ధికి రూ.10 వేయిలు ఆర్థిక సహాయం



పెగడపల్లి, ప్రభాతవార్త : మండలంలోని బతికపల్లిలో మసీద్ అభివృద్ధి పనులకై పెగడపల్లి సహకారం సంఘం అధ్యక్షులు రమణరావును మసీద్ కమిటి సభ్యులు శనివారం పెగడపల్లిలో కలిసారు. ఈ సందర్భంగా మసీద్ అభివృద్ధి పనులకు రమణరావు రూ.10 వేయిలు ఆర్థిక సహాయాన్ని కమిటి సభ్యులకు అందజేశారు. మసీద్ అభివృద్ధికి సహకరించిన రమణరావుకు మండల కోఆప్షన్ సభ్యులు రహీం, కమిటి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదు




పెగడపల్లి , ప్రభాతవార్త: పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదని సర్పంచ్ గొర్రె భాగ్యలక్ష్మీ ప్రశాంత్ అన్నారు. మండలంలోని దేవికొండ గ్రామంలో అధికారులు శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుల మత బేధాలు, అంటరానితనం ఉండరాదని, కుల మతాలకతీతంగా తారతమ్య భేదాలు లేకుండా పండుగలు నిర్వహించుకోవాలన్నారు. అందరు సమానులే అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, ఎఎస్ఐ సత్తయ్య, ఉప సర్పంచ్ ఆమర్, అంబేద్కర్ సంఘం నాయకులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్దీకరణ చేయాలి




పెగడపల్లి , ప్రభాతవార్త: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజేషన్ చేయాలని సమ్మెలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ముందు రెండవ రోజు నిరసన తెలిపారు. ఈ రిలే నిరహర దీక్షకు మండల కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, సంచర్ల సర్పంచ్ గోలి మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, నాయకులు కడారి తిరుపతి, చెట్ల కిషన్, సంతోష్, కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు నదీమ్, ప్రధాన కార్యదర్శి వంశీ, కార్యదర్శులు ప్రేమలత, శంకర్, లావణ్య, పీటర్, పద్మ, మంజుల, హేమంత్, నిఖీల్ రెడ్డి, శ్రీకాంత్, రజని, ప్రవీన్, మధు, తదితరులు ఉన్నారు.

## పిహెచ్‌డి పట్టా పొందిన ఓదెల వాసి మాటేటి అశోక్

ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలం ఓదెల గ్రామ నివాసి అయిన మాటేటి అశోక్‌కు పిహెచ్‌డి పట్టా పొందారు. మాటేటి అశోక్ ప్రస్తుతం పెద్దపల్లి పట్టణంలో ట్రినిటి ఫార్మసీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. బుధవారం హైదరాబాద్ జెఎన్‌టియు యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి పట్టా లభించింది. డాక్టర్ కె. రాజు పర్యవేక్షణలో పోవేసి క్యూలర్ బెస్ట్ కొల్లాయిడర్ కారియర్స్ ఫర్ ట్రాన్స్‌డర్మల్ డ్రగ్ డెలివరి అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను పిహెచ్‌డి పట్టా పొందారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకుడు అశోక్ పిహెచ్‌డి పట్టాను యూనివర్సిటీ ప్రతినిధులు ప్రధానం చేశారు. అశోక్ కు పిహెచ్‌డి పట్టా రావడం పై వారి మిత్రులు గడిగొప్పుల సంతోష్, ఇతర మిత్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## రెండవ రోజు చేరుకున్న కార్యదర్శుల సమ్మె



కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త : తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శులు అన్నారు. రెండవ రోజు శనివారము మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన కోరికలు అయినందున ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొనుకటి మల్లారెడ్డి, మందరమ వెంకన్న, కాసర్ల తిరుపతిరెడ్డి, వుప్పాల నాగార్జునరావు, ఆడెపు శ్రీదేవి, రాజు, బండ రవిందర్‌రెడ్డి, గోన శ్యామ్, దేవేందర్రావు, ఆకుల చిరంజీవి, బుర్ర మంగా, సదయ్యలు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పైనుండి గీతా కార్మికునికి గాయాలు

ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన పూరెల్ల మల్లేశం 45 సంవత్సరాలు శనివారం తన వృత్తిలో భాగంగా తాడిచెట్టు పైకి ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి చెయ్యి విరిగి తీవ్ర గాయాలైనట్లు బంధువులు తెలిపారు. కరీంనగర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



# పట్టణ చివర వార్డులను అభివృద్ధి చేస్తా

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** పట్టణాభివృద్ధి ప్రతి ఒక్కరు సహకరించాలని పట్టణంలోని చివరి వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ పేర్కొన్నారు. జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో, శనివారం పురపాలక అధ్యక్షులు గోలి శ్రీనివాస్ అధ్యక్షతన ఏప్రిల్-2023 మాసం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో గతంలో కంటే చాల అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలుపుతూ ఇట్టి సమావేశంలో ఆదాయ వ్యయములు, పురపాలక సంఘ పారిశుధ్య కార్మికులకు 2023-24 సంవత్సరమునకు యూనిఫామ్స్, సబ్బులు, నూనె, చెప్పులు, చీపుర్లు



కొనుగోలు చేయుట, మోటీ బజార్ శ్మశానవాటిక యందు సిసి ప్లాట్ ఫారం నీటి సరఫరా సమకూర్చుట మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వరకు పైప్‌లైన్ వేయుట, త్వరలో బీరయ్య జాతర ఉత్సవాలు ఉన్నందున వాటి నిర్వహణ ఏర్పాట్లు, వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వాహణ ఏర్పాట్లు చేయుట, తదితర పనులు ఏర్పాటు చేయుటకు రూ.80 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో 32 అజెండా అంశములు ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలుపడం జరిగింది. పలువురు సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకురాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ,కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ బి.నరేష్, మున్సిపల్ ఇంజనీర్ జె.రాజేశ్వర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు శరణతేజ, అనిల్, టిపివో శ్రీనివాస్, టిపిఎస్ జి.తేజస్విని, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల యెల్లం, జెఏఓ గణేష్, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# మే 7న జరగబోయే బిఎస్పీ తెలంగాణ భరోసా

**జగిత్యాల, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం హైదరాబాద్‌లో జరగబోయే బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ భరోసా భారీ బహిరంగ సభ పోస్టర్‌ను బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, జిల్లా ఇంచార్జీలు మద్దెల నారాయణ మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరగబోయే బహిరంగ సభకు జాతీయ బహుజన్ సమాజ్ పార్టీ ఐరన్ లేడి కుమారి మాయవతి మే 7న తేదిన ముఖ్య అతిథిగా వస్తున్న సందర్భంగా జిల్లాలోని బహుజన సమాజాన్ని పార్టీ నాయకులు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు పెద్దఎత్తున పాల్గొని తెలంగాణ భరోసా భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఇంచార్జీ చిర్ర శంకర్, నియోజకవర్గ ఇంచార్జీ నక్క విజయ్ కుమార్, నక్క గంగాధర్, గుడిసెల ప్రవీన్, కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి



బొల్లంపల్లి సంపత్‌కుమార్, తిరుపతి, బత్తుల లక్ష్మణ్, సలీం, రాజు, చంద్రశేఖర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న సమస్యలపై తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత



**ప్రభాతవార్త, ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండల కేంద్రంలో డిసిసి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రైతన్న సమస్యలపై తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ జిల్లా పర్యటనలో భాగంగా అకాల వర్షాల వలన మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతే ఎకరానికి 10వేల చొప్పున పరిహారం ప్రకటించినప్పటికి ఇంత వరకు ఏ ఒక్క రైతు ఖాతాలో ఒక పైసా కూడా జమకాలేదన్నారు. గత వారం రోజులుగా పడుతున్నటువంటి వర్షాల వలన వరి రైతులు కోసిన ధాన్యంను అమ్ముకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మొక్కుబడిగా ఐకెపి సెంటర్లను ప్రారంభించినప్పటికి ఒక్క బస్తా ధాన్యాన్ని కూడా ఎత్తిన పాపాన పోలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి త్వరిత గతిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే తడిసిన ధాన్యాన్ని తాలు తరుగు పేరుతో కటింగ్ చేయకుండా తీసుకోవాలని కోరుతూ మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడెపు ఓదెలు, అరెల్లి రమేష్ గౌడ్, సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, మారపల్లి వంశీ, మధు తదితరులు పాల్గొన్నారు.

## సంకెనపల్లిలో సివిల్ రైట్స్‌డే

**వెల్గటూర్, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం సంకెనపల్లి గ్రామంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దొంత రాజేశ్వరి ఆధ్వర్యంలో సివిల్ రైట్స్‌డేను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామంలో కుల వివక్షను విడనాడి, అంటరానితనాన్ని రూపుమాపి, అందరూ సమానత్వంతో మెలగాలని ఆమె పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యా దినోత్సవ వేడుకలు



**సారంగాపూర్, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో శనివారం అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యా దినోత్సవ వేడుకలను ఐసిడిఎస్ ధర్మపురి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గత సంవత్సరం అంగన్వాడీ సెంటర్‌లో జరిగిన ప్రీ స్కూల్ కార్యక్రమాలను పిల్లలతో చేసి చూపించారు. తదుపరి పిల్లలకు మనో వికాస అభివృద్ధికై అభివృద్ధి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లత మాట్లాడుతూ 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కోల జమున శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఆకుల జమున, రాజిరెడ్డి, పంచాయతీ అధికారులు, అంగన్వాడీ టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



**వెల్గటూర్, ప్రభాతవార్త :** నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. వెల్గటూర్ మండల కేంద్రంలోని జెడ్పి స్కూల్లో నిర్వహించిన నవోదయ పరీక్షకు 210 మంది విద్యార్థులకు 179 మంది విద్యార్థులు హాజరుకాగా బాలురలో 111 మందికి 94 మంది విద్యార్థులు, బాలికలలో 99 మందికి 85 మంది విద్యార్థినీలు హాజరైనట్లు మండల విద్యాధికారి బత్తుల భూమయ్య పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు చీఫ్ సూపరింటెండెంట్‌గా ఎం.లచ్చయ్య, డిపార్ట్మెంట్ అధికారిగా కె.పద్మాలత, తహశీల్దార్ వి.రమేష్ వ్యవహరించారు.

## సురక్షిత నీటిని అందించలేని దౌర్భాగ్య స్థితిలో సింగరేణి

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్**



**గోదావరిఖని, ప్రభాతవార్త.** రామగుండంలో కార్మిక కుటుంబాలకు కనీస సురక్షిత నీటిని అందించలేని దౌర్భాగ్య స్థితిలో సింగరేణి ఉందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. ఆర్జీ 1 ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ సదానందం ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల కోట్ల టర్నోవర్ చూపించే యాజమాన్యం కార్మికుల కష్టాన్ని విస్మరించడం బాధ కలిగిస్తోందని, అన్నారు. గుక్కెడు మంచినీటి కోసం రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో ఐఎన్‌టియుసి చేసిన వరుస పోరాటాల ఫలితంగా యాజమాన్యం గత సింగరేణి డైరెక్టర్ల సమావేశంలో ఫిల్టర్ల నిర్మాణం కోసం 20 కోట్ల నిధులు మంజూరు చేసిందని అన్నారు. అయినప్పటికీ ఇప్పటి చేపట్టడం లేదని అన్నారు. ప్రస్తుతం తక్షణ చర్యల కింద కార్మికుల కుటుంబాలకు 2లక్షల గ్యాలన్ల మిషన్ భగీరథ నీటిని కార్మిక కుటుంబాలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సమ్మె నోటీసు ఇచ్చి మరీ ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గుమ్మడి కుమారస్వామి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, లక్ష్మీపతి గౌడ్, శంకర్ రావు, రాజేందర్, కలవేన శ్యామ్, రంగెట్టి నరేందర్, వికాస్ కుమార్ యాదవ్, వద్దెపల్లి దాస్ తదితరులున్నారు.

## కమీషన్లు తీసుకున్న ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలి



**గోదావరిఖని, ప్రభాతవార్త.** దళిత బంధులో కమీషన్లు తీసుకున్న ఎమ్మెల్యేలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రిని వైఎస్సార్ టిపి రామగుండం ఇన్‌ఛార్జి జిమ్మిబాబు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. దళిత బంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే చిట్టా తన వద్ద ఉందని, కొందరు ఎమ్మెల్యే లబ్దిదారుల వద్ద నుంచి 3లక్షల రూపాయల వరకు డబ్బులు తీసుకున్నారని, బిఆర్ఎస్ ప్రతినిధుల సభలో చేసిన వ్యాఖ్యలను కోర్టు సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ అధినేయిత్రి షర్మిల నాయకత్వంలో దళితుల పక్షాన పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

## టేకుర్తి గ్రామంలో రేషన్‌షాప్‌పై విచారణ చేసిన మండల రెవెన్యూ సిబ్బంది



**ప్రభాతవార్త, ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలో గల రేషన్‌షాప్ నెంబర్ 2058004 యజమానిపై పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మండల తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలోని రెవెన్యూ సిబ్బంది శనివారం టేకుర్తి గ్రామాన్ని సందర్శించి విచారణ చేయగా మోతె కృష్ణప్రియకు చెందిన రేషన్‌షాప్‌ను తానే నడుపుకుంటూ రేషన్ సరుకులను ప్రజలకు పంపిణీ చేస్తుందని గ్రామ ప్రజలు తెలిపారని అన్నారు.

## వడగండ్ల వానకు నష్టపోయిన పంట పొలాలను సందర్శించిన ఎంపిపి

**తంగళపల్లి, (ప్రభాతవార్త) :**
అకాల వడగండ్ల వానకు నష్టపోయిన పంట పొలాలను తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామంలో ఎంపీపీ పడగల మానస, ఫ్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. పంట నష్టపోయిన వివరాలను వ్యవసాయ అధికారులు అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తారని తెలిపారు. రైతులు మనోధైర్యంతో ఉండాలని ప్రభుత్వం తరపున సాయం అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుర్గా ప్రసాద్, ఏఈవో నరేష్ , ఉపసర్పంచ్ సతీష్ యాదవ్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అవిష్కార్ 2K23 పోస్టర్ ఆవిష్కరణ

**తిమ్మాపూర్, (ప్రభాత వార్త):**
తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో మే నెల 4,5,6 మూడు రోజుల పాటు నిర్వహించబోయే జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక, క్రీడల సదస్సు - అవిష్కార్ 2K23 పోస్టర్‌ను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ.... మూడు రోజుల జాతీయ స్థాయిలో సదస్సులో వివిధ కళాశాల నుండి అధ్యాపకులు, విద్యార్థులే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా అందరూ పాల్గొంటారని, ఇందులో నిర్వహించే ఈవెంట్‌లో పాల్గొన్న ప్రతిభ గల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయగలమని తెలిపారు. అటు తర్వాత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ....ఇందులో నిర్వహించే ఈవెంట్స్ వలన విద్యార్థులు విజ్ఞాన సముపార్జనతో పాటు నూతన సాంకేతిక ఆవిష్కరణల గురించి కూడా తెలుసుకోగలుతారని తెలిపారు. చివరగా ఈఈఈ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతి పి. ఓదెలు యాదవ్ మాట్లాడుతూ... ఈ మూడు రోజుల సదస్సులో ప్రాజెక్టు ఎక్స్పో, పేపర్ ప్రజెంటేషన్, క్విజ్, సర్క్యూట్ డిజైనింగ్ మొదలగు టెక్నికల్ ఈవెంట్స్‌తో పాటు నాన్ టెక్నికల్ ఈవెంట్స్ టగ్ ఆఫ్ వార్, ట్రెజర్ హంట్, తంబోలా, రంగోలి, లైవ్ లుడో, గల్లీ క్రికెట్, హ్యాండ్ రెజ్లింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు మొదలగునవి నిర్వహించబడునని తెలిపారు. ఈ పోస్టర్ కార్యక్రమంలో పాలనాధికారి పారువెల్ల రామారావు, మీడియా ఇంచార్జీ గొంటి రమేష్, అకాడమిక్ ఇంచార్జీ డాక్టర్ సిహెచ్ శశికాంత్, వివిధ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం

**చందుర్తి, (ప్రభాతవార్త) :**
చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది.ఇ ఈ కళ్యాణ



వేడుకలకు గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చారు. సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ స్వామివారి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్శరాములు, అంజయ్య, సాగర్, తిరుపతి, శ్రీనివాస్, వంశీ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలి

**తంగళపల్లి, (ప్రభాతవార్త) :**
తంగళపల్లి మండల కేంద్రంలో శనివారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవదిక సమ్మెకు సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించేంత వరకు సిఐటియు వీరి పోరాటానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, మోర అజయ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, కార్యదర్శి లింగంపల్లి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయంలో కానిస్టేబుల్ విద్యార్థులకు శుభాబినందన సభ

**కరీంనగర్ టౌన్ (ప్రభాతవార్త):**
జిల్లా గ్రంధాయలంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కానిస్టేబుల్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శుభాభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా టౌన్ ఏసిపి తుల శ్రీనివాస్‌రావు విచ్చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ.. కార్పోరేటర్ విద్యార్థులకు ధీటుగా గ్రంధాయలంలో విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకున్నారని అన్నారు. అనేక మార్లు గమనించినప్పుడు రాత్రి 2 గంటలకు కూడా విద్యార్థులు చదువుకుంటున్న పరిస్థితిని గమనించినట్లు తెలియజేశారు. మీరు ఒత్తిడి నీ జయించి ప్రశాంతమైన మనసుతో పరీక్షకు హాజరుకావాలని, శ్రమే జీవిత లక్ష్యంగా కష్టపడి చదివిన మీకు విజయం తప్పక వరిస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చాలా పారదర్శకంగా పరీక్షలను నిర్వహిస్తుందని దళారులను నమ్మొద్దు మోసపోవద్దు అని విజ్ఞప్తి చేశారు. మీ కష్టం మీ చదువు మిమ్మల్ని విజయ తీరాలకు చేరుస్తుంది అని అన్నారు. మీ అందరికి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అందరూ ఎలాంటి భయంకి, అపోహాలకు తావు ఇవ్వకుండా పరీక్షలకు హాజరు కావాలని, అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు పుస్తకంనీ ఎసిపికి ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 400 మంది కానిస్టేబుల్ పరీక్షకు హాజరు కాబోతున్న విద్యార్థులు, జిల్లా గ్రంధాలయ సంస్థ సిబ్బంది సరిత, మల్లయ్య, రాజమల్లయ్య, బీఆర్ఎస్ యూత్ నాయకులు పటేల్ శ్రావణ్‌రెడ్డి, సోమిరెడ్డి నరేష్‌రెడ్డి, గంగాధర చందు, గుర్రం సతీష్, నారగోని శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బోర్‌కు భూమిపూజ చేసిన ఎంపీపీ పడగల మానస

**తంగళపల్లి, (ప్రభాతవార్త) :**
తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో ఎంపీపీ పడగల మానస శనివారం బోరుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు లక్ష రూపాయలతో గ్రామంలో బోరు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం బోరును మంజూరు చేసిన ఎంపీపీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల



రవీందర్, ఎంపిటిసి నలవాల రేణుక జలంధర్‌రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు అవధూత మహేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో పారమిత విద్యార్థుల ప్రభంజనం ..

**కరీంనగర్ ఎడ్యుకేషన్, (ప్రభాతవార్త) :**
పారమిత విద్యార్థుల ప్రతిభకు నిలువుటద్దం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, చరిత్రను సృష్టించడంలో ఎదురులేదనడానికి నిదర్శనమే ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫలితాలు. మొదటి విద్యా సంవత్సరంలోనే 47 శాతం మంది విద్యార్థులు ఐఐటి జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ చరిత్రలో విశేషమైన ఘనత సాధించారు. పారమిత ఐరిస్ పాఠశాల నుండి మొత్తం 38 మంది విద్యార్థులు మొదటిసారిగా పరీక్ష రాయగా అందులో ఎం.తేజేశ్వర్ 99.41 పర్సంటైల్ సాధించి అగ్రగామి సాధించగా కే.హర్షవర్ధన్‌రెడ్డి 98.48 పర్సంటైల్ సాధించి ద్వితీయ స్థానం, వేముల అభినయ 96.90 పర్సంటైల్ సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. కాగా మొత్తం 38 మంది విద్యార్థులు ఐఐటి జేఈఈ మెయిన్స్‌లో పరీక్ష రాయగా అందులో 18 మంది విద్యార్థులు ఐఐటి జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించి రికార్డు సృష్టించారు. అలాగే 10 మంది విద్యార్థులు 90కు పైగా పర్సంటైల్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరోసారి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ .. దృఢమైన అభ్యాసం, పర్యవేక్షణ విజయానికి కారణమని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రశ్మిత, అనుకర్‌రావు, ప్రసూన, వి.యు.ఎం.ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ ఎం.శ్రీకర్, సమన్వయకర్త నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ నేతలు

**వీణవంక, (ప్రభాత వార్త):**
వీణవంక మండల కేంద్రంతో పాటు నర్సింగాపూర్, చల్లూరు గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను జిల్లా కాంగ్రెస్ నేతలు వన్నె రాజ మల్లయ్య, కొల్పుల రామచంద్రం, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు హుస్సేన్ లు శనివారం రైతులతో కలిసి పరామర్శించారు. వారి వెంట గంగాడి రాజిరెడ్డి, జయపాల్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

**గంభీరావుపేట, (ప్రభాతవార్త) :**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్ తన కుమారుని జన్మదిన వేడుకలు శనివారం స్థానిక మా అనాధ వృద్ధాశ్రమంలో నిర్వహించారు. అనాధ వృద్ధుల సమక్షంలో తన కుమారుడైన శ్రేయన్ జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు భోజనం ఏర్పాటుతో పాటు వృద్ధులకు పండ్లు బ్రెడ్డును అందించారు. ఈ కార్యక్రమంలో మా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మల్లుగారి నర్సాగౌడ్ పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం నిఘా

## - ప్రజలకు భరోసానిస్తూ చైతన్య పరుస్తున్న సిఐ సతీష్

మంథని - ప్రభాతవార్త

శాంతిభద్రత పరిరక్షణలో నిరంతరం నిఘా పెడుతూ ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పోలీసు సిబ్బందితో పర్యవేక్షణచేస్తూ శాంతి భద్రతల విషయంలో ఎంత పెద్ద సమస్య వచ్చినా తనదైన శైలీలో పరిష్కరిస్తూ అదేవిధంగా ప్రజలను చైతన్యపరుస్తు వారికి భరోసాగా నిలుస్తు మంథని పోలీస్ సిఐ సతీష్ అందరి మన్ననలను అందుకుంటున్నారు. మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా భాద్యతలు స్వీకరించే నాటికి మంథని సర్కిల్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి మండలాల్లో శాంతి భద్రతలు కొంత ఇబ్బంది కరంగా ఉండేవి అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన న్యాయవాదుల హత్య మంథని సర్కిల్‌లో జరిగిన నేపథ్యంలో సతీష్ మంథని సిఐగా వచ్చిన తరవాత అంత పెద్ద సంఘటనను తనదైన శైలీలో పర్యవేక్షణ చేసి ఏలాంటి రాజకీయ గొడవలు జరుగకుండా చూడటంలో సిఐ సతీష్ పలువురి మన్ననలను అందుకున్నారు. మంథని సర్కిల్‌లోని వివిద పోలీసుస్టేషన్లను తరచూ సందర్శిస్తు శాంతిభద్రతల విషయంలో వివిధ నేరాలకు సంబంధించిన విషయంలో ఆయా స్టేషన్ ఇంఛార్జీలకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందిస్తు వారికి వెన్నుదన్నుగా ఉంటు నేరాలను నియంత్రించటంలో తనదైన ముద్ర వేసుకున్నారు. మంథని సర్కిల్ పరిధిలోని యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా ఈ ప్రాంతంలోని యువతకు గ్రామాల్లో, కళాశాలల్లో వారికి కౌన్సిలింగ్ ఇచ్చే కార్యక్రమాలు చేపట్టుతున్నారు. మంథని సర్కిల్ పరిధిలో గంజాయిని పూర్తిస్థాయిలో నిషేదించే విధంగా కఠిన చర్యలు తీసుకుంటూ దానికి అనుగుణంగా సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘాను ఏర్పాటు చేసి రెండు సార్లు మంథని నుండి ఇతర ప్రాంతాలకు గంజాయిని తరలించే ముఠాను పట్టుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు, యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా ఉండేందుకు వారికి అవసరమైన క్రీడా సామాగ్రిని అందిస్తూ యువతను క్రీడలవైపు మొగ్గుచూపేవిధంగా చర్యలు తీసుకున్నారు. మంథని సర్కిల్ పరిధిలోని అనేక గ్రామాల్లోని యువతకు క్రీడాసామాగ్రిని అందించి వారిని ప్రోత్సహించారు. అదేవిధంగా యువతలో క్రీడాసూ ్ఫర్తి నింపటానికి గ్రామాల్లో వారికి క్రీడాపోటీలు ఏర్పాటు చేసి ప్రోత్సాహకాలు అందించారు. సామాజిక సేవ చేయటంతో పాటు మంథని ప్రాంతానికి చెందిన యువత ద్వార పోలీసు సిబ్బంది ద్వార రక్తదాన శిభిరాలను ఏర్పాటు చేశారు. యువత తప్పుడు మార్గంలోకి పోతే భవిష్యత్తు తరాలకు ఇబ్బందులుగా ఉంటుందని భావించిన సిఐ సతీష్ ప్రధానంగా యువతను మంచి మార్గంలోకి తీసుకవచ్చే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. మంథని సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణకు ముఖ్యంగా దొంగతనాలను నియంత్రించటానికి ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేసి దానికి అనుగుణంగా పోలీసు సిబ్బంది ద్వార రక్షణ చర్యలు తీసుకున్నారు. గతంలో జరిగిన దొంగతనాలకు సంబంధించిన వారిని కూడ పట్టుకుని వారినుండి వస్తువులను రికవరీ చేసేవిధంగా చర్యలు తీసుకున్నారు. మంథని సర్కిల్ పరిధిలోని మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లోని అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు మంథని మండలంలోని కేవలం 8గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. సిసి కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేసే విషయంలో సిఐ సఫలీకృతులైనారు. సిసి కెమెరాల ప్రాధాన్యత దాని వలన నేరాలు ఏవిధంగా నియంత్రణ జరుగుతాయో ప్రజలకు, ప్రజాప్రతినిధులకు వివరించటంతో స్వచ్ఛంధంగా గ్రామస్థుల సహాకారంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయగలగుతున్నారు. అదేవిధంగా మంథని ప్రాంతంలో ఇసుక లారీల రవాణ ఎక్కువగా ఉండటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఇసుక లారీలతో మంథని ప్రాంతంలో ఎంతో మంది ప్రాణాలు పోగోట్టుకోవటంతో ప్రమాదాల నివారణకు పోలీసుశాఖ ఆధ్వర్యంల ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పోలీసు, రెవెన్యూ, అర్‌ఆండ్‌బి, రవాణ శాఖ ఆధ్వర్యంలోకమిటీ వేసి ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ ముందస్తుగా తగు చర్యలు తీసుకున్నారు. దీనితో పాటు ప్రతిరోజు ఇసుక లారీల డ్రైవర్లకు డ్రంక్‌అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని కూడ చెప్పటడం జరుగుతుంది. మైనర్లు ద్విచక్రవాహానాలు నడిపించటం అదేవిధంగా త్రిబుల్‌రైడ్ చేయటం లాంటివి చేయకుండా నిరంతరం పోలీసులతో వాహానాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. యువత సెల్‌ఫోన్లను ఎక్కువగా వినియోగించటంతో దాని వలన కలిగే నష్టాలను అదేవిదంగా సైబర్ నేరాల గురించి అవగాహనకల్పిస్తున్నారు. రాజకీయంగా ప్రత్యేక వాతావర్ణం సంతరించుకున్న మంథని ప్రాంతంలో ఏ చిన్న సమస్య అయిన అది పెద్ద రాజకీయ దుమారంగా మారుతుంది దీనిని దృష్టిలో ఉంచుకుని రాజకీయంగా సోషల్‌మీడియా ద్వార విమర్శలు చేసుకునే వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వటంతో పాటు అతిక్రమించి వ్యక్తిగతంగా పోస్టింగ్‌లు పెట్టుకునే వారిని బైండోవర్ చేసిన సందర్భాలు ఉన్నాయి. రాజకీయంగా విద్వేశాలు చెలరేగకుండా సిఐ తనదైన శైలీలో వ్యవహరిస్తూ ఏలాంటి రాజకీయ గొడవలు లేకుండా శాంతిభద్రతలను కాపాడుతున్నారు. మహిళల విషయంలో, బాలికల విషయంలో మరింత జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. వారికి షీటీంల గురించి అవగాహన చేయటంతో పాటు బాలికల కళాశాలల్లో షీటీంతో కౌన్సిలింగ్‌లు ఇప్పించటంతో పాటు వారికి రక్షణగా ఉండే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటు వారికి భరోసా కల్పిస్తున్నారు. మంథని సర్కిల్ పరిధిలో మావోయిస్టు కార్యకలాపాలు లేకపోయినను తిరిగి నిర్వహించకుండా మావోల ప్రభావం ఉన్న గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేయటంతో పాత నేరస్థుల కదలికలు, లొంగిపోయిన మావోయిస్టుల కదలికలపై నిఘా పెట్టి ప్రజలు రక్షణలో ముందున్నారు. మంథని సిఐగా భాద్యతలు స్వీకరించిన నాటినుండి నేటి వరకు మంథని సర్కిల్ పరిధిలోని అన్ని మండలాల ప్రజలు శాంతిభద్రతల విషయంలో పోలీసుశాఖకు సహాకరిస్తున్నారని చిన్నచిన్న సంఘటనలు జరిగినను వెంటనే వాటిని నివారిస్తున్నామని ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వార పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకం కావటంతో పాటు రామగుండం సీపీ, పెద్దపల్లి డిసిపి, గోదావరిఖని ఏసిపి అదేశాలు, సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు పాటిస్తూ ప్రజలకు పోలీసుశాఖపైన భరోసా నింపేవిధంగా కృషిచేస్తున్నామని సిఐ సతీష్ తెలిపారు.





## కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వేరుశనగపంటపై అవగాహన

రామగిరి - ప్రభాతవార్త

మండలంలోని లొంకకేసారం గ్రామ పరిధిలోని కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వేరుశనగ పంటపైన రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. శనివారం క్షేత్రదినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సామూహిక ప్రథమశ్రేణి ప్రదక్షణ క్షేత్రంలో 23వేల ఎకరాల్లో వేరుశనగ విత్తనాలను కలుపు మందు రభీ కాలంలో ఉచితంగా రైతులకు కృషివిజ్ఞాన కేంద్రం ద్వార పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి సారిగా వేరుశనగ పంటలను పంటమార్పిడి ప్రోత్సహించటానికి రైతులకు పంపిణీ చేయటం జరిగిందన్నారు. కృషివిజ్ఞాన కేంద్రం ద్వార చేపట్టుతున్న వివిధ కార్యక్రమాలను రైతులకు వివరించారు. రైతులు కేవలం ఒకే పంటపైన ఆధారపడకుండా ఆరుతడి పంటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆరెల్లి దేవక్క, లొంకకేసారం సర్పంచ్ ఎండి మంజూర్, కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి, బాస్కర్‌రావు, శాస్త్రవేత్తలు భాస్కర్‌రావు, డాక్టర్ వినోద్, డాక్టర్ అర్చన, ఉపసర్పంచ్ కనుకయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థను కాపాడుకున్న చరిత్ర బిఆర్‌ఎస్ ప్రభుత్వానిదే

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

రామగిరి - ప్రభాతవార్త

సింగరేణిని అన్నివిధాలుగా కాపాడుకుని కార్మికులకు అండగా ఉన్న చరిత్ర బిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. శనివారం సింగరేణి సంస్థ ఆర్జీ1 ఓసి 5లో హెడ్‌ఓవర్ మెన్‌గా పనిచేసిన తాత వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ ఊదరి శంకరయ్య పదవివిరమణ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా పదవి విమరణ చేసిన వారిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు సింగరేణి సంస్థ ప్రజలను ఇబ్బందులు పెట్టి భూములు లాక్కుంటదనే భావన ఉండేదని బిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత భూములను లాక్కోవటమే కాకుండా కాపాడుకునే ఆలోచన అందరికి వచ్చిందన్నారు. సింగరేణి కార్మికులను, రైతులను, ప్రజలను ఒకే తాటిపైకి తీసుకవచ్చింది బిఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నారు. గతపాలకులు ఏనాడు కార్మికుల సమస్యలు పట్టించుకోలేదని కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చేవారన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం గురించి, టిజిబికెస్ నాయకత్వం గురించి కార్మికులు, నాయకులు ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.




## జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేష్

మంథని - ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా విధుల్లోకి చేరి నాలుగు సంవత్సరాలు ప్రోబేషనరిగా పనిచేసిన జెపిఎస్‌లను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని జెపిఎస్‌ల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సమస్యల సాదనకోసం నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు కాంగ్రెష్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2019లో విదుల్లోకి చేరిన జెపిఎస్‌లను ఇంతవరకు రెగ్యులర్ చేయకపోవటం విచారకరమన్నారు. ఇంతవరకు పూర్తిచేసిన ప్రోబేషనరి కాలాన్ని సర్వీసులోకి పరిగణిస్తూ ప్రభుత్వం జివో విడుదల చేయాలనిఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మరణించిన పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటూ ప్రభుత్వం వారి కుటుంబంలో ఒకరికి కారుణ్యనియామాకం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావికంటి సతీష్,, మంథని సత్యం, వేల్పుల రాజు, ఆర్ల నాగరాజు, పెంటరి రాజు, దొరగోర్ల శ్రీనివాస్, ఉట్ల అనిల్,,ఒదెలు, జనుగామ సదవలి,అక్కపాక సదయ్య, కెక్కెర్ల సందీప్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు అందజేస్తున్న దీర్ఘకాలిక రుణాలను రైతులు పూర్తిస్తాయిలో సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. శనివారం సొసైటీ కార్యాలయంలో మండలంలోని లక్కేపూర్ గ్రామానికి చెందిన గొట్టెముక్కుల శ్రీనివాస్‌రెడ్డి కి దీర్ఘకాలిక రుణం కింద డ్రగ్‌వెల్‌కు రూ.1.60లక్షలు, ఎలక్ట్రిక్ మోటార్‌కోసం రూ. 40వేలు, పైప్‌లైన్ కింద రూ.2లక్షలు మొత్తం రూ.4లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు కొత్త శ్రీనివాస్, లెక్కల కిషన్‌రెడ్డి, సిఈవో మామిడాల ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని బిట్టుపల్లి గ్రామానికి చెందిన దేవ మల్లయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శనివారం గ్రామ సర్పంచ్ పొగుల సదానందం,గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల సమ్మయ్య అందించారు. ఇటీవల మల్లయ్య ఆసపత్రిలో చికిత్సపోంది జడ్పీచైర్మన్ పుట్ట మదు ద్వార సిఎంఆర్‌ఎఫ్‌కోసం ధరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.20,000చెక్కును వారు అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం లో పేదవానికి కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తెలుసూరి కుమార్, మంతని సదయ్య, వార్డు సభ్యులు దేవ సమ్మయ్య, ఏదండ్ల సది, నాయకులు పోగుల మల్లయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం

- మంత్రి నోట కొత్తింటి మాట - అధికారికంగా ప్రకటించడమే తరువాయి



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** గత కొంతకాలంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిపై పెట్టుకున్న కొంతమంది ఆశావాహుల కలలు నీరుకారిపోయాయి. ఎట్టకేలకు గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం ఖరారైంది. మంత్రి కేటీఆర్ నోట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన రైతు కొత్తింటి హనుమంతరెడ్డి పేరు వినిపించింది. అధికారికంగా ప్రకటించడమే తరువాయిగా తెలుస్తుంది. మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సుతారి బాలవ్వ కొనసాగి పదవీ కాలము పూర్తికావడంతో పలువురు ఆశావాహులు తమ అనుమాయిలతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి విషయమై పలుమార్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఇప్పటివరకు స్థానికేతరులకే మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించగా ఈసారి ఎలాగైనా మండల కేంద్రానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కించుకోవాలని పలువరు ఆశావాహులు తమ తమ విశ్వ ప్రయత్నాలు కొనసాగించారు. ఎట్టకేలకు గతంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కొనసాగి ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న కొత్తింటి హనుమంతరెడ్డి పేరు మంత్రి నోట వినిపించడం కొందరికి మింగుడు పడడం లేదు. ఇక్కడి నుండి శుక్రవారం హైదరాబాద్‌కు మంత్రి కేటీఆర్ వద్దకు వెళ్లిన పలువురి నాయకుల సమక్షంలో మంత్రి కేటీఆర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హనుమంతరెడ్డి పేరును ప్రస్తావించారు. పేరు ప్రకటనతో అక్కడికి వెళ్ళిన పలువురు నాయకులు విస్మయానికి గురైనట్లు తెలుస్తుంది. ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ అధ్యక్ష నియామకాలు సీక్వెన్సీల బట్టి ఇక్కడ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రైతైన అగ్రవర్ణానికి చెందిన హనుమంతరెడ్డి పేరు మంత్రి ప్రస్తావించినట్లు తెలుస్తుంది. మంత్రి స్వయంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హనుమంతరెడ్డిని నియమించినట్లు చెప్పడం అధికారికంగా ప్రకటించడమే తరువాయిగా అన్నట్లు తెలుస్తుంది. ఎన్నో ఆశలతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై ఆశపడ్డ పలువురు ఆశావాహులకు మంత్రి కొత్తింటి పేరు ప్రస్తావించడం కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలుస్తుంది.

# డాక్టర్ల నిర్లక్ష్యంతో బలి అవుతున్న మహిళల ప్రాణాలు

- జగిత్యాల మాతశిశు ఆసుపత్రి సిబ్బందిపై ఫిర్యాదు

- జాతీయ మానవ హక్కుల మండలి జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యంతో ఆపరేషన్లు వికటించి జగిత్యాలలో జరిగిన పలువురు బాలింతల మరణం,కడుపులో గుడ్డ పేలుకలు మరిచిన సంఘటనపై శనివారం జాతీయ మానవ హక్కుల మండలి స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో జాతీయ మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేశారు.జాతీయ మానవ హక్కుల మండలి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అయిల్నేని శ్రీనివాసరావు ఆదేశాలతో జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం ఆధ్వర్యంలో యూత్ వింగ్,మహిళా వింగ్ సభ్యులు ఫిర్యాదు చేశారు.జగిత్యాల మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిలో వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల గత ఆరు నెలలుగా జరిగిన ఆపరేషన్స్ వికటించి పలువురు బాలింతలు మరణించారు.అలాగే ఈ మధ్యకాలంలో మరో మహిళ ఆపరేషన్ సమయంలో కడుపులో గుడ్డ పేలికలు మరిచిపోయిన సంఘటన సంచలనం రేకెత్తించింది.ఈ రెండు సందర్భాలను పురస్కరించుకొని జాతీయ మానవ హక్కుల కమీషన్‌కు ,జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతకు ఫిర్యాదుల చేశారు.సరైన విచారణ జరిపించి బాధ్యులైన వైద్యులు,సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే బాధిత కుటుంబీకులను అన్ని రకాలుగా ప్రభుత్వమే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూస్తూనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.జాతీయ మహిళా కమీషన్ న్యూడిల్లీ,జాతీయ మానవ హక్కుల కమీషన్ న్యూఢిల్లీ,రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర గవర్నర్,ఆరోగ్య శాఖ మంత్రికి ఈ మెయిల్,రిజిస్ట్రర్ ద్వారా పిర్యాదు చేసినట్లు సంస్థ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం తెలిపారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 ధ్రువీకరణ పనులు పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 సంబంధించి ధ్రువీకరణ పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023పై శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌లతో కలిసి ఎంపిడిఓ, ఎంపిఓలతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించి 4 అంశాలను మన జిల్లాలోని ప్రతీ గ్రామంలో వంద శాతం అమలు చేస్తున్నామని, వీటిని పరిశీలించేందుకు కేంద్ర బృందాలు జులై మాసంలో వచ్చే అవకాశం ఉందని, ఎంపిడిఓలు, ఎంపివోలు క్షేత్ర స్థాయిలో గ్రామాలలో తనిఖీలు నిర్వహించి, ఏవైనా చిన్న, చిన్న లోపాలు ఉంటే సరిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండల పరిధిలో వెంటనే సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బందితో సమావేశం నిర్వహించి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023పై అవగాహన కల్పించాలని, మనకు అందుబాటులో ఉన్న రెండు నెలల సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ మరింత మెరుగ్గా గ్రామాలను తీర్చిదిద్దాలని, ప్రజలందరికీ సంపూర్ణ అవగాహన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, చిన్న చిన్న లోపాలు, పొరపాట్లను గుర్తించి వెంటనే సవరించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జడ్పి సీఈవో శ్రీనివాస్, ఎంపిడిఓలు, ఎంపివోలు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# స్పష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలి

మొదటి పేజీ తరువాయి...

- ఓటరు జాబితాలో సవరణలను పక్కాగా నిర్వహించాలి
- ఓటర్లకు ఎపిక్ కార్డులను అందించండి
- ప్రతివారం పోలిటికల్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించాలి
- రాష్ట్ర ఎన్నికల కమిషన్ సంయుక్త ఎన్నికల అధికారి రవికిరణ్

**కరీంనగర్ ప్రభాతవార్త:** తప్పులకు ఆస్కారం లేని ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ సంయుక్త ఎన్నికల అధికారి రవికిరణ్ సూచించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో రాష్ట్ర సంయుక్త ఎన్నికల అధికారి రవికరణ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలు సజావుగా జరగాలంటే ఈవిఎంల కన్న ముందు ఓటరు జాబితా స్పష్టంగా ఉండాలని, ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించడంలో అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. ఓటరు జాబితా నుండి చనిపోయిన, వలసపోయిన ఓటర్ల వివరాలను తొలగించడంలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఓటరు చనిపోయిన క్రమంలో అతని మరణధృవీకరణ ఆధారంగా గాని, ధృవీకరణ లేనట్లయితే వారి కుటుంబ సభ్యులు ద్వారా ధృవీకరణను పొందాలని తెలిపారు. అదేవిధంగా విఎల్ఓలు సర్వేకు వెళ్లిన సమయంలో ఓటర్ జాబితాలో ఉన్నవారు ఇంటివద్ద లేకపోవడంతో వారిని వలస వెళ్లిన వారిగా భావించరాదని, వారికి రిజిషర్డు పోస్టు ద్వారా లేఖపూర్వకంగా తెలియజేసిన తరువాతే జాబితా నుండి తొలగించాలన్నారు. మే 15లోగా డెలిషన్ నివేదికను అందించాలని తెలిపారు. జాబితా నుండి తొలగించిన వారి వివరాలను తిరిగి నమోదు చేసేటప్పుడు ఖచ్చితమైన ధృవీకరణలను ఆధారంగా తీసుకోవాలని సూచించారు. ఓటరుగా గుర్తింపు పొందిన వారందరికీ ఎపిక్ కార్డులను అందించాలని, ఒకే చిరునామాతో నమోదైన వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, మార్పులు చేపట్టాలని తెలిపారు. డాటా ఎంట్రీలో ఎర్పడే సాంకేతిక సమస్యలను తెలియజేయాలన్నారు. ప్రతి వారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పొలిటికల్ కో ఆర్డినేషన్ సమావేశమును నిర్వహించి జాబితాతో చేపట్టిన సవరణలపై అభ్యంతరాలను స్వీకరించాలని, సమావేశం అనంతరం వివరాలను భద్రపరచాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలో ప్రైవేటు సిబ్బందిని ఎన్నికల విధులకు వినియోగించరాదని, ప్రతివారం సీఈఓ పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికల అధికారి హమిద్, అదనపు కలెక్టర్లు జి.వి.శ్యాంప్రసాద్‌లాల్, గరిమా అగర్వాల్, పిడి డిఆర్డిఓ శ్రీలత, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు ఆనంద్‌కుమార్, హరిసింగ్, సహాయ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

